జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 138 విశాఖపట్నం బుధవారం 02 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00

# కేంద్రబడ్జెట్ 2022 పార్లమెంటులో ప్రవేశపెట్టిన నిర్మలమ్మ



ఢిల్లీ: పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నాల్గోసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. సుమారు గంటన్నరపాటు ప్రసంగించిన నిర్మలా సీతారామన్.. ఈ ఏడాది ద్రవ్యలోటు 6.9గా ఉంటుందని అంచనా వేశారు. ఇక రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణ పరిమితిని రూ. లక్ష కోట్లకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కీలకాంశాలు ఇవే..

రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి వడ్డీ రహిత రుణ పరిమితిని రూ.15 వేల కోట్ల నుంచి రూ.లక్ష కోట్లు కేటాయింపు

రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు వడ్డీ రహిత రుణాలు

ఈ ఏడాది ద్రవ్యలోటు 6.9 గా ఉంటుందని అంచనా

2023లో ద్రవ్యలోటు 6.4 గా ఉంటుందని అంచనా

2022 మూలధన వ్యయం 35.4 శాతానికి పెంపు

రూ. 7.50 లక్షల కోట్ల కేటాయింపు

ప్రతి తరగతికి ఒక టీవీ ఛానెల్ ద్వారా పాఠాలు, ప్రాంతీయ భాషల్లో పాఠాలు, ప్రస్తుతం 12 విద్యా టీవీ ఛానెల్స్ ఉండగా.. వీటిని 200 కి పెంపు

2 లక్షల అంగన్వాడీ కేంద్రాల అప్‌గ్రేడేషన్

75 జిల్లాల్లో 75 ఈ-బ్యాంకులు(డిజిటల్ బ్యాంక్స్)

అన్ని పోస్టాఫీసుల్లో బ్యాంకింగ్ సేవలు. డిజిటల్ పేమెంట్, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు

ఇకపై డిజిటల్ పాస్‌పోర్టులు. చిప్ ఆధారిత పాస్‌పోర్టులు మంజూరు

పీఎం గృహ నిర్మాణ పథకానికి రూ.48 వేల కోట్ల కేటాయింపులు

ప్రధాని ఆవాస్ యోజన కింద 80 లక్షల ఇళ్లు నిర్మాణం

అర్బన్ ఏరియాలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులుగా షిప్స్ ఉపయోగిస్తాం

పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఉన్నత స్థాయి ప్యానెల్ ఏర్పాటు

వచ్చే 3 ఏళ్లలో 400 కొత్త వందే భారత్ రైళ్లు

దేశవ్యాప్తంగా వంద గతిశక్తి కార్గో టెర్మినల్స్ నిర్మాణం

25 వేల జాతీయ రహదారుల నిర్మాణం

మేకిన్ ఇండియాలో భాగంగా 60 లక్షల ఉద్యోగాల కల్పన

డిజిటల్ యూనివర్సిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం

వంట నూనె దేశీయంగా ఉత్పత్తి చేసేలా చర్యలు

పట్టణ ప్రణాళిక, ప్రజా రవాణాపై అధ్యయనం

రూ250 కోట్లుతో 5 విద్యా సంస్థల ఏర్పాటు

ఇకపై కేంద్ర మంత్రిత్వ శాఖల లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే

అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కాగిత రహిత విధానం

త్వరలో 5 జీ టెక్నాలజీ సేవలు, 2022 నాటికి 5 జి స్పెక్ట్రమ్ వేలం

2025 నాటికి ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ పూర్తి

పీపీపీ రూపంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్

ఎగుమతుల ప్రోత్సాహకానికి ఎస్ఈజెడ్‌లో సమూల మార్పులు

ఎగుమతుల ప్రోత్సాహకానికి కొత్త చట్టం

రక్షణ రంగంలోనూ ఆత్మనిర్భర్ భారత్ అమలు

రక్షణ రంగంలో పరిశోధనలకు ప్రైవేట్ పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలకు అవకాశం

డిఫెన్స్ బడ్జెట్‌లో 25 శాతం డిఫెన్స్ రీసెర్చ్ కోసం కేటాయింపులు

పర్యాటక ప్రాంతాల్లో పీపీపీ పద్ధతిలో అభివృద్ధి పనులు

ఎనిమిది పర్యాటక ప్రాంతాల్లో 60 కిమీ మేర రోప్‌వేలు

సోలార్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రూ. 19500 కేటాయింపులు

10 రంగాల్లో క్లీన్ ఎనర్జీ యాక్షన్ ప్లాన్

ఎంఎస్ఎంఈల ఉత్పత్తుల అమ్మకాలకు ప్రత్యేక పోర్టల్

వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు ప్రత్యేక పోర్టల్

పీపీపీ మోడల్‌లో ఆహార శుద్ధి పరిశ్రమలు

ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

(మిగతా 2లో..)

## ఇది సామాన్యునికి ఉపయోగపడని బడ్జెట్ : మమత బెనర్జీ



కోల్‌కతా : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్ వల్ల సామాన్యులకు ఏమాత్రం ఉపయోగం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమత బెనర్జీ మండిపడ్డారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వల్ల అణగారిపోతున్నవారికి దీనివల్ల ఉపశమనం కలగదని చెప్పారు. మమత మంగళవారం ఇచ్చిన ట్వీట్‌లో, ఈ బడ్జెట్‌లో సామాన్యులకు శూన్యం ఉందన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వల్ల సామాన్యులు అణగారిపోతున్నారన్నారు. అలాంటివారికి ఈ బడ్జెట్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం చెప్పుకోవడానికి ఏమీ లేదన్నారు. ఇది పెగాసస్ స్పిన్ బడ్జెట్ అని దుయ్యబట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత రాజ్యసభకు సమర్పించారు. ఈ బడ్జెట్ ప్రజలకు స్నేహపూర్వకమైనది, ప్రగతిశీలమైనదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. మరిన్ని మౌలిక సదుపాయాలు, మరిన్ని పెట్టుబడులు, మరింత అభివృద్ధి, మరిన్ని ఉద్యోగాలకు నూతన అవకాశాలను తీసుకొచ్చే బడ్జెట్ ఇది అని తెలిపారు.

## ఇది ప్రగతిశీల బడ్జెట్ : మోదీ



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్ ప్రజలకు స్నేహపూర్వకమైనది, ప్రగతిశీలమైనదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. మరిన్ని మౌలిక సదుపాయాలు, మరిన్ని పెట్టుబడులు, మరింత అభివృద్ధి, మరిన్ని ఉద్యోగాలకు నూతన అవకాశాలను తీసుకొచ్చే బడ్జెట్ ఇది అని తెలిపారు. వందేళ్లలో వచ్చిన భయానక విపత్తు కోవిడ్-19 మహమ్మారి సమయంలో అభివృద్ధి పట్ల నూతన ఆత్మవిశ్వాసాన్ని ఈ బడ్జెట్ తీసుకొచ్చిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ఈ బడ్జెట్ సామాన్యులకు అనేక నూతన అవకాశాలను సృష్టిస్తుందని చెప్పారు. పేదల సంక్షేమం ఈ బడ్జెట్‌లో చాలా ముఖ్యమైన అంశమని చెప్పారు. ప్రతి పేద వ్యక్తికి తప్పనిసరిగా ఓ పక్కా గృహం, కొళాయి నీరు, మరుగుదొడ్డి, గ్యాస్ సదుపాయం ఉండాలన్నారు. ఈ బడ్జెట్‌లో వీటన్నిటి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారని తెలిపారు. అదే సమయంలో ఆధునిక ఇంటర్నట్ కనెక్టివిటీపై సమానంగా శ్రద్ధ చూపించారని చెప్పారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన వారికి మరింత సేవ చేయాలనే తపనను, దృఢనిశ్చయాన్ని బీజేపీలో పెంచిందని చెప్పారు. పర్వతమాల స్కీమ్ మన దేశంలో మొదటిసారి అమలవుతోందన్నారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ-కశ్మీరు, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ పథకం వల్ల పర్వతాలపై ఆధునిక రవాణా వ్యవస్థ నిర్మితమవుతోందని చెప్పారు.

## కేంద్ర బడ్జెట్ నిరుత్సాహపరిచింది
## ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: ఈ బడ్జెట్ బూస్టర్‌లా ఉంటుందనుకున్నామని.. అనుకున్నంత ఆశాజనకంగా లేదని వైఎస్సార్‌సీపీ ఎంపీలు అన్నారు. మంగళవారం ఢిల్లీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి కేంద్ర బడ్జెట్‌పై మీడియా సమావేశంలో మాట్లాడుతూ “నదుల అనుసంధానం ఆహ్వానించతగ్గ పరిణామం. బడ్జెట్‌లో వృద్ధిరేటు 9.2 శాతమన్నారు, అభినందనీయం. 6.9 నుంచి 6.4 వరకు లోటు తగ్గిస్తామన్నారు. గతంలో? పోలిస్తే 35 శాతం మూలధన వ్యయం పెరిగిందని” ఎంపీ అన్నారు. “ఎఫ్ఆర్‌బీఎం పరిధి కేంద్రానికైనా.. రాష్ట్రానికైనా ఒకటే. కేంద్రం ఆ పరిధి దాటవచ్చు.. రాష్ట్రాలు దాటకూడదు అంటున్నారు. ఇది ద్వంద్వ ప్రమాణాలకు దారి తీస్తుంది. మూలధన వ్యయం పెంపును స్వాగతిస్తున్నాం. వివిధ పథకాలకు సంబంధించి కేంద్రం ఫిక్స్ చేస్తున్న ఫార్ములా ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు సరైన న్యాయం జరగడం లేదు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. జీఎస్టీ నష్టపరిహారం మరో ఐదేళ్ల పాటు కొనసాగించాలి. ఫైనాన్స్ కమిషన్ ఫార్ములా వల్ల ఏపీకి అన్యాయం జరుగుతుందని” విజయసాయిరెడ్డి అన్నారు. నదులు అనుసంధానం చేస్తామనడం మంచి పరిణామం. పీఎం గతిశక్తితో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామన్నారు. ఉద్యోగాల భర్తీపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా లేదు. ఎంఎస్‌పీకి న్యాయబద్ధతపై బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. సేవా రంగంలో గ్రోత్ లేదని ఆర్థిక సర్వే చెబుతోంది. ప్రభుత్వం రంగ సంస్థల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నామని” ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

## జీతాల పెరుగుదలను తెలుసుకునేలా బ్రేక్ అప్ ఇచ్చాము
## ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్



అమరావతి: ఉద్యోగులకు సీఎం ఏమి చెయ్యగలరో అన్నీ చేస్తారని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ అన్నారు. ఈ మేరకు సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐఆర్ ఉన్నా.. ఐఆర్ లేకున్నా ఉద్యోగుల జీతం పెరుగుతుంది. ఎవ్వరికీ జీతం తగ్గకూడదని సీఎం చెప్పారు. గత పీఆర్సీ నుంచి ఇప్పటి పీఆర్సీ వరకు చూస్తూ ఎక్కువ పెరుగుదల ఉంది. ఐఆర్‌తో కలిపినా పెరుగుదల ఉంది. ఎవ్వరికీ జీతాలు తగ్గలేదు. ఈ రోజు రాత్రికి అందరికీ జీతాలు వచ్చాక తెలుస్తుంది. ఉద్యోగులు ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. వాస్తవానికి ప్రతి ఏటా 15 శాతం ఆదాయం పెరగాలి. పీఆర్సీకి అదనంగా గ్రాట్యుటీ, హౌసింగ్ స్కీమ్ వలన అదనపు ప్రయోజనం ఉంది. ఉద్యోగులంతా ప్రభుత్వంలో భాగం. ప్రతి పీఆర్సీ అప్పుడు చర్చల కమిటీ ఉంటుంది. ఇప్పుడు ఉద్యోగులు ఏ సమస్య ఉన్నా చర్చించుకుందాం. సమ్మె ఆలోచనను విరమించుకోండి. మనమంతా ఒక కుటుంబం. హెచ్ఆర్ఏ లాంటివి మాట్లాడుకుందాం రండి. ఉద్యోగులను చర్చలకు రమ్మని కోరుతున్నాను’ అని సీఎస్ సమీర్ అన్నారు. ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్ మాట్లాడుతూ.. ఆర్థిక శాఖ నుంచి ఉద్యోగులను.. మంత్రులు, అధికారులతో చర్చలకు రమ్మని కోరుతున్నాను. ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తాం. ఒకటో తేదీన జీతాలు వెయ్యడం ప్రభుత్వ బాధ్యత. 3.69లక్షల సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు జీతాలు వేశాము. 1.75 లక్షల ఇతర ఉద్యోగులకు జీతాలు వేశాము. (మిగతా 2లో..)

## జీతం పడకుండా తగ్గినట్లు మీకు ఎలా తెలుసు?: ఏపీ హైకోర్టు



అమరావతి: పీఆర్సీ జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. జీతం పడకుండా తగ్గినట్లు మీకు ఎలా తెలుసు అని హైకోర్టు ప్రశ్నించింది. ‘సమస్య పరిష్కారం కోసం కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు సమ్మె చేయడం అంటే ధర్మాసనంపై అనవసర ఒత్తిడి కలిగించడమే.. ఉద్యోగుల సమ్మెతో సమస్య పరిష్కారం కాదు’ అని హైకోర్టు పేర్కొంది. కోర్టుకు ఏజీ శ్రీరాం వాదనలు వినిపిస్తూ.. ఉద్యోగులు అనవసర భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒక్క రూపాయి కూడా తగ్గదన్నారు. అత్యున్నతమైన న్యాయస్థానం భావించినట్లే మేము కూడా కోర్టులో పిటిషన్‌కు సంబంధించిన విచారణ నడుస్తున్నప్పుడు సమ్మె చేయటం ప్రయోజనకరం కాదని భావిస్తున్నామని అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు.




# కేంద్ర బడ్జెట్ 2022 కీలకాంశాలు..

## జీతాల పెరుగుదలను తెలుసుకునేలా బ్రేక్ అప్ ఇచ్చాము

(మొదటిపేజీ తరువాయి)

94,800 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు జమచేశాము. 3.3 లక్షల మంది పెన్షనర్లకు జమచేశాము. 3,97,564 రెగ్యులర్ ఉద్యోగుల జీతాలు కూడా వేశాము. వారికి శాలరీ బ్రేక్ అప్ కూడా పంపాము. ప్రతి ఉద్యోగి వారి జీతాల పెరుగుదలను తెలుసుకునేలా బ్రేక్ అప్ ఇచ్చాము అని ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్ అన్నారు.

## జల బిందెలు బోనాలు ఉత్సవంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఫిబ్రవరి1 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని శ్రీ కలకత్తా కళీమాత స్వరూప శివదుర్గ భవాని అమ్మవార్ల జలబిందెలు,బోనాలు మహోత్సవ, ఊరే గింపు కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను మున్సిపల్ చెర్మెన్ రంగాపురం రాఘ వేంద్ర పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు భక్తులు ఉదయభాను పూలతో సన్మానించారు.

## పౌరసరఫరాల, రెవెన్యూ అధికారులు పలు హొటల్స్ పై తనిఖీలు



నందిగామ ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణం లో అనధికారకంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లు పై రెవెన్యూ పౌరసరఫరాల అధికారులు కొరడా ఝుళిపించారు హొటల్స్ లో తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీల్లో చాలా చోట్ల అనధికారికంగా గృహావసరా లకు వినియోగించే సిలిండర్ను కమర్షియల్ గా వాడు తున్నట్లు గుర్తిం చారు అట్టి వారిపై తగుచర్యలకు ఉ పక్రమించారుఅనధికారికంగా వినియోగిస్తున్న 9 గ్యా స్ సిలిండర్ల పట్టుకున్నారు.గృహ అవసరాలకు ఉ పయోగిస్తున్న గ్యాస్ సిలిండర్ నుపట్టుకొని హొటల్ యజమాని పై కేసు నమోదు చేసి గ్యాస్ సిలిండర్లను స్వాధీనంచేసుకున్నారు.నిబంధన ప్రకారం డమాస్టిక్ (పెద్ద) గ్యాస్ సిలిండర్ వాడాల్సి ఉండగాగృహఅవస రాలకు ఉపయోగపడే సిలిండర్లు వాడటాన్ని గుర్తిం చారుఈ దాడులలో పౌరసరఫరాల అధికారి రా మ్మూర్తి రెడ్డి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు ,సి బ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబును పరామర్శించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి:కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు ఉ పసర్పంచ్ వేమా సురేష్ బాబు కొన్ని రోజుల క్రితం కరోనా వైరస్ భారీన పడి కరోనా ను జయించి ఇంటి లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ డా క్టర్ మొండితోక అరుణ్ కుమార్ కంచికచర్ల వేమా సురేష్ బాబు ఇంటికి వచ్చి ఆయన ఆరోగ్యం పరిస్థితి తెలుసుకుని, ఆయను జాగ్రత్తగా ఉండాలని ఆరో గ్యం కుదుట పడేవరకు బయటకు రావద్దని, మాస్క్ ధరిం చి జాగ్రత్తలు తీసుకోవాలి అని డాక్టర్ సలహాలు తీసు కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ త్వరగా కోలుకోని ప్రజాసేవ లో, పార్టీ కార్యక్రమాల్లో పాల్గన్నా లని కోరుకుంటున్నానని తెలియజేశారు

## జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయండి: మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్. రాధ



పొన్నూరు ఫిబ్రవరి01( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలో జగనన్నా కాలనీ కు సంబంధించి 4,500 మంది లబ్ధి దారులను ఎంపిక చేసి ఫస్ట్ పేజ్, సెకండ్ ఫేజ్ లో మూడు వేల ఏడు వందలు మందికి ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె తెలిపారు.ప్రభుత్వం 1.80 లక్షల తో పాటు ద్వాక్రా సంఘాల ద్వారా 35,000 అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు వేగవంతముగా గృహ నిర్మాణాలు చేసుకొని సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఆమె సూచించారు.ఇప్పటికే కాలనీలో వాటర్ పైప్ లకు పనులు జరగడంతో పాటు విద్యుత్ స్తంభాలు రోడ్లు వివిధ మౌలిక వసతులు సమకూరుస్తున్న ట్లు ఆమె అన్నారు. వార్డు సచివాలయ సిబ్బందిని సంప్రదించి, లేదా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వివరాలు అడిగి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆమె కోరారు. ఇప్పటికే జగనన్న కాలనీల నిర్మాణానికి వివిధ వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించి నట్లు ఆమె పేర్కొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

నిధుల సమీకరణకు సావర్ గ్రీన్ బాండ్ల
త్వరలో డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్ట నున్న ఆర్బీఐ
2022-23లోనే అమల్లోకి డిజిటల్ కరెన్సీ
డిజిటల్ కరెన్సీ కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ
ఎలక్ట్రికల్ వాహనాలకు మరిన్ని ప్రోత్సాహకాలు
త్వరలో రహదారులపై బ్యాటరీలు మార్చుకునే సౌకర్యం
ప్రజారవాణాలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగానికి ప్రణాళికలు
పెట్రో డీజిల్ వినియోగాన్ని భారీగా తగ్గించే వ్యూహం
వచ్చే 5 ఏళ్లలో 60 లక్షల ఉ ద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. వద్ధిరేటులో మనం ముందున్నామని
దేశ వ్యాప్తంగా కొత్తగా 25 వేల జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు నిర్మల తెలిపారు.
వచ్చే ఐదేళ్లలో 13 లక్షల కోట్ల ఉ త్పత్తి ఆధారిత ఇన్సెంటివ్ లు అందిస్తున్నట్లు నిర్మల పేర్కొన్నారు.
చిన్న, మధ్యతరహా రైతుల కోసం వన్‌నేషన్ వన్‌ప్రొడక్ట్ పథకం అమలు 2023 నాటికి 2 వేల కి.మీ రైల్వే లైన్లు పెంపు
రవాణ రంగంలో మౌలిక సదుపాయాల కోసం రూ.20 వేల కోట్లు కేటాయింపులు - భారత్‌లో అవసరాలకు అనుగుణంగా మెట్రో రైలు కనెక్టివిటీ
వచ్చే ఐదేళ్లలో 13 లక్షల కోట్ల ఉ త్పత్తి ఆధారిత ఇన్సెంటివ్‌లు
చిన్న రైతులు, చిన్న పరిశ్రమలకు అనుగుణంగా రైల్వే నెట్‌వర్క్
వ్యవసాయ క్షేత్రాల పర్యవేక్షణకు కిసాన్‌డ్రోన్‌లను అభివృద్ధి
దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం
కృష్ణా, పెన్నా, కావేరి నదుల అనుసంధానానికి ప్రణాళిక
ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ మరింత సులభతరం, రెండేళ్ల దాకా రిటర్స్ ఫైల్ చేసుకునే అవకాశం

## బిల్డింగ్ అండ్ కార్పెంటర్స్ వర్కర్స్ నూతన భవన ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ సామినేని



ఉదయభాను జగ్గయ్యపేట ఫిబ్రవరి 1 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్ సామి నేని విశ్వనాథం న గర్ లో జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూ నియన్ మరియు మండలం కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కా ర్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేడే రోజున కా ర్మికులు అందరు కలిసి చెట్లు కింద్ర, మీటింగ్ పెట్టుకుం టూ అనేక ఇబ్బందులు పడేవారు అని వారికి ఇప్పు డు అటువంటి ఇబ్బందులే లేకుండ బిల్డింగ్ వర్కస్ యూనియన్ భవనం ఎంతగానో ఉపయోగప డు తుందని జగ్గయ్యపేట పట్టణం అభివృద్ధి రియల్ ఎస్టే ట్ బిజినెస్ పెరిగితే భవనాల కట్టుబడి పెరుగుతుంది అని అలాగే కార్మికులకు ఉపాధి దొరుకుతుంద ని,అం దరి సహకారాలతో జగ్గయ్యపేట పట్టణం అభివృద్ధి పథంలో నడపాలని అలాగే కార్మికులు లు ఎవ్వరు కూడా ఇబ్బందులు పడకూడదనే భావనతో పనులు ఉండాలని అలాగే కార్పెంటర్ వర్కర్ భవనాన్ని పరిశీ లించి వసతులు లేని భావన నిర్మాణానికి ఇబ్బం దు లు పడుతున్నారు అని గ్రహించి నావంతుగా సహా య సహకారాలు అందిస్తానని త్వరలో బిల్డింగ్ పూ ర్తిచేసి ప్రారంభోత్సవం జరపాలని తెలియజేశారు. త దనంతరం కార్మికులకు ఉపయోగపడే బ్యాగులను వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెడి సిసి బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సి ప ల్ చెర్మెన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చెర్మెన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్,ఫిరోజ్ ఖాన్, వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.

## మా వార్డులో పర్యటన చేయండి... సమస్యలు పరిష్కారం చేయండి



**38వ వార్డు టీడీపీ కౌన్సిలర్ జంగా సుజాత**

చిలకలూరిపేట :(ప్రజా పాలన)పట్టణంలోని గల 38వవార్డు పరిధిలో పలు సమ్యసలను పరిష్కరించాలని కోరుతూ, మునిసిపల్ కమీషనర్, చైర్మన్ లకు తెలుగుదేశం పార్టీ 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత మంగళవారం అందజేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొంద్రుపాడులోని ప్రారంభ కల్వర్టు దగ్గర నుంచి చివరి హద్దు ఇంటూరి భద్రాచలం ఇంటి హద్దు దాకా గతంలో సిమెంటు రోడ్డు నిర్మించి 30 సంవత్సరాలు అయింది. ఆ రోడ్డు బద్దలుబద్దలుగా పగిలి పాడైపోయిందన్నారు. వెంటనే సిమెంటు రోడ్డు నిర్మాణం జరగాలని కోంద్రుపాడు ప్రజల కోరుకొంటున్నారని ఆమె పేర్కొన్నారు. వైయస్సార్ కాలనీలో గత ప్రభుత్వంలో విద్యుత్ పోల్స్ నిర్మించి ఉన్నారు. వాటికి వైర్ కేబుల్ గాని, హౌస్ సర్వీస్ గాని, విద్యుత్ లైట్స్ గాని లేక చాలా ఇబ్బందిగా ఉంది. అక్కడ పాములు, ఇతర విష పురుగులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారని,ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు అర్జీ ఇచ్చి ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.మదర్ థెరిస్సా కాలనీలోని కల్వర్టులు పూర్తిగా పాడైపోయి, కింది స్థాయికి ఉండడం వలన మురుగునీరు చేరి, దుర్వాసన, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆ పరిసరాలలోని కాలువలో పూడిక తీయించాలని ఆమె అధికారులను కోరారు. వైయస్సార్ కాలనీ ఎదురు గల రాజీవ్ గృహకల్ప 50 కుటుంబాల వారు నివసిస్తున్నారు. డ్రైయిన్స్ గాని, రోడ్డు గాని ఏమీ లేదు. ఆ గృహాల వైపు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, అధికారులు తగిన చర్యలు తీసుకొని మా యొక్క ఆరోగ్యాలను కాపాడాలని అక్కడి అంటూన్నారని తెలిపారు. వర్షాలు పడినప్పుడు నీరు నిల్వ ఉండి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని,అరిఫుల్లానగర్ లో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డుకు ఇరువైపులా కాలువ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఒకసారి మున్సిపల్ కమిషనర్ , చైర్మన్ లు మా వార్డులో పర్యటన చేసి ఎదుర్కొంటున్న ఇబ్బందులు గమనించి ప్రజలకు తగిన న్యాయం చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగా వినాయకరావు, ఆరికట్ల భూలక్ష్మి, రమావతుసాలిభాయ్, షేక్ నాగూర్ మీరా వలి, ధూమాపాటి మధు, ఎండ్లూరి రంగా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



భీమవరం, ఫిబ్రవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లా జాయింట్ కలెక్టర్, భీమవరం మున్సిపల్ ప్రత్యేక అధికారి హిమాన్షు శుక్లా మంగళవారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసుతో కలసి పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా గరగపర్రు రోడ్డులోని విజయలక్ష్మి థియేటర్ నుండి కొవ్వాడ అన్నవరం రోడ్డు వరకు నిర్మించే డ్రైన్ ప్రాంతాన్ని, కల్వర్టు నిర్మించే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం అమృత్ పథకంలో రూ 36 కోట్లతో నిర్మాణంలో ఉన్న 39 వ వార్డులోని రిజర్వాయర్ ను, త్రీ టౌనులోని ఏ ఆర్ కె ఆర్ స్కూల్ పక్కన నిర్మిస్తున్న రిజర్వాయరును, పంపింగ్ మెయిన్ లైన్, డిస్ట్రిబ్యూషన్ లైను పరిశీలించారు. అక్కడ నుండి విస్సాకోడేరు లేఅవుట్ ను సందర్శించి పేదలకు కేటాయించిన స్థలాల పూడికపై శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసుతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. అనంతరం హౌసింగ్ బోర్డులో నిర్మాణంలో ఉన్న పలురోడ్లను పరిశీలించారు. అక్కడి నుండి టూ టౌనుకు వచ్చి 32వ వార్డులో నిర్మాణంలో ఉన్న రోడ్డును, మోక్షగుండానికి వెళ్లే క్లోజ్ డ్రైన్ ను పరిశీలించారు. ఏ ఆర్ కె ఆర్ స్కూలును ఆకస్మిక తనిఖీ చేసి క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థుల టేబుల్స్ పాతవి ఉండటంతో ప్రధానోపాధ్యాయుడు, జాయింట్ కలెక్టర్ సత్యనారాయణలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాఠశాల గోడపై ప్రపంచపటం పై రాష్ట్రాల పేర్లు ఇంగ్లీషులో తప్పుగా నమోదు కావడంతో మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. తదనంతరం స్కూల్ టాయిలెట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. స్కూల్ టాయిలెట్లను, పరిసర ప్రాంతాలను ఇదేవిధంగా ఉ ంచాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్ల నిర్వహణ బాగుందని ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవద్దని డీఈవోకు జాయింటు కలెక్టర్ సూచించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారుల పనితీరు ఏమాత్రం సక్రమంగాలేదని నెల రోజులు గడువు ఇస్తానని అప్పటికి కూడా అధికారుల్లో మార్పు లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాఖల వారీగా జిల్లా జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా, శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ టి. వేణుగోపాల్, డ్వామా పి.డి. రాంబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర. వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు, హౌసింగ్ ఈఈ పిచ్చయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆర్ వి సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ యం. శ్యామల, తహసిల్దార్ ఏ వి రమణారావు, వివిధశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలి




పొన్నూరు ఫిబ్రవరి01( ప్రజా పాలన ప్రతినిధి) పొన్నూరు ఏ డి ఏ కార్యాలయం వద్ద మంగళవారం టిడిపి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పార్టీ నాయకులు, రైతులు తో కలిసి ధర్నా చేపట్టారు.రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు.వైసిపి ప్రభుత్వం విధానాల వల్ల రైతులకు ఎరువులు, విత్తనాలు దొరక్క ఇబ్బందిపడుతున్నారని ధూళిపాళ్ల విమర్శలు గుప్పించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జె.డి . విజయ భారతి తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమంలో రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అన్నదానం



కావలి ఫిబ్రవరి 1ప్రజాపాలన ప్రతినిధి : ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామా మధుసూదన రావు ఆధ్వర్యంలో మంగళవారం చొల్లంగి అమావాస్య సందర్భంగా కావలి పరిసర ప్రాంతమైన పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని గిరిజనులకు భోజనం పంపిణీ చేపట్టారు. కావలి జర్నలిస్ట్ మామిడాల సాయికుమార్, చేవూరు నివాసి నాగబాబు, కావలి నివాసి కళ్యాణ్ వర్మ సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానానికి సహకరించిన కుటుంబ సభ్యుల ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటునాని ట్రస్ట్ చైర్మన్ దామా మధుసూదన రావు తెలిపారు. వైద్యోనారాయనో హరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోగులను చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ట్రెజరర్ దామ రాజ్యలక్ష్మి, అధ్యక్షురాలు శారద, రామచంద్ర, నూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు , నెల్లూరు , తిరుపతి తెలుగు రైతు విభాగం పరిశీలకులు గా కండ్లగుంట



కావలి ఫిబ్రవరి 1ప్రజాపాలన ప్రతినిధి :ఒంగోలు, నెల్లూరు, తిరుపతి రైతు విభాగం పరిశీలకులుగా నియమితులైన కళ్ల గుంట మధు బాబు నాయుడుకి మైనంపాటి జగదీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రైతులకు మరింతగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

## వైఎస్ఆర్‌సిపి పథకాల పుస్తకాలను పంపిణీ చేసిన ...అమరా



కావలి ఫిబ్రవరి 1ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో 33వ వార్డులోని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఎంత ఎంత లబ్ధి చేకురిందని వాటికి సంబంధించి బుక్స్‌ను మంగళవారం వార్డులోని ప్రజలకు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా అందజేసారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు ఇన్‌చార్జ్ అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తో పాటుగా వార్డులోని వైఎస్సార్సీపీ నాయకులు బొగ్గవరపు వెంకటేశ్వర్లు. పెసల వెంకటేశ్వర్లు. చిల్లర నరసింహారావు .మరియు వార్డులోని వాలంటరీ లు కాసుల విజయ. ఆనాల కవిత. రెహమాన్ .తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో రాహు, కేతు లకు ప్రత్యేక పూజలు

పొన్నూరు ఫిబ్రవరి01(ప్రజాపాలన ప్రతినిధి) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ,శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో మంగళవారం రాహు, కేతువుల కుప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలతో దోషనివారణ సుఖ సంతోషాలతో ఉండాలని పట్టణానికి చెందిన 23 మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మారుతీ సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దేవాలయంలో ప్రతి మంగళవారం, ఆదివారాలు రాహు, కేతువులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి: చందన నాగేశ్వర్




రాజమండ్రి రూరల్ ప్రజాపాలన ప్రతినిధి : కోటిపల్లి బస్టాండ్ వద్ద రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్. స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద వైస్సార్సీపీ మహిళ విభాగం ఆధ్వర్యంలో మహిళలు అందరూ కొవ్వొత్తుల తో నిరసన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ విజయవాడ లో 14 సంవత్సరాల అమ్మాయి భవనం మీద నుంచి దూకేసి చనిపోవడం అత్యంత బాధాకరమని,టీడీపీ నేత వినోద్ జైన్ ఎంత దారుణమైన లైంగిక వేధింపులకు గురిచేసాడో, మానసిక వేదనకు గురిచేసాడో ఈ బలవన్మరణం చాటుతోందని,ఆ బాలిక తీవ్ర మనస్థాపానికి మరియు మానసిక క్షోభకు గురై తన ఉంటున్న అపార్ట్మెంట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని తెలియజేసారు. మానవత్వం లేని వ్యక్తికి సంఘంలో చోటు ఉండకూడదు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన వినోద్ టీడీపీ నేత ను కఠినంగా శిక్షించాలని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ప్రజల తరఫున కోరుతున్నాని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేస్తూ మహిళలకు-అన్ని విభాగాలలో ప్రాధాన్యత ఇస్తూ, చట్ట సభల్లో మహిళలుకు 50% రిజర్వేషన్ అమలు చేస్తున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా దిశా పోలీస్ స్టేషన్ ద్వారా మరియు ప్రత్యేక మహిళా పోలీసులు నియమించి వారి యొక్క సమస్యలను వీరందరి ద్వారా సామరస్యంగా పరిష్కరిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. అంతేకాకుండా మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దిశా యాప్ ద్వారా మహిళలు యొక్క రక్షణకు శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ వారు మహిళలను వేధింపులకు గురిచేస్తూ మరో వైపు నారీ సంకల్ప దీక్ష చేయడం చాలా విడ్డురంగా ఉందని చందన నాగేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హితకారిణీ సమాజం చైర్మన్ కాశీ ముని కుమారి డైరెక్టర్ దేవులపల్లి సరిత, రాష్ట్ర ఖాదీ బోర్డు డైరెక్టర్ పిల్లి నిర్మల కుమారి, , ముస్లిమ్ సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షకీలా బేగం,పడమటి నాగమణి, అంగడ సత్యప్రియ, దుంప శ్రీదేవి, పెన్నాడ లక్ష్మి, చప్పిడి జ్యోతి, పట్టపగలు వెంకటలక్ష్మి, వరలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి మిందే నాగేంద్ర, సంయుక్త కార్యదర్శి పేయ్యల రాజేష్, ముద్దల అను, మత్సెటి శివ, జిల్లా టెలికాం సలహా సభ్యులు గేదె అన్నపూర్ణ రాజు, సబ్బేళ్ళ విజయ దుర్గ రెడ్డి, బిల్డర్ చిన్న, దుంప చంద్రారెడ్డి, డాక్టర్ బాజీ, అనుసూరి రమణ, బీధం రాజు, పీతా రామ కృష్ణ, పెనుమాక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 3న చలో విజయవాడ కు వామపక్షాల మద్దతు

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




కాకినాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు చేపడుతున్న ఆందోళనకు మద్దతుగా పి.ఆర్.సి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు,వేదికపై వామపక్ష నేతలు ఎం .రాజశేఖర్ ,ఎం దుర్గాప్రసాద్ ,తోకల ప్రసాద్ ,కె .సత్తిబాబు ,దువ్వశేషుబాబ్జి ,జె .వేంకటేశ్వర్లు ,అర్జున రావు , సత్యనారాయన ,బేబిరాని ,బొబ్బిలి శ్రీనివాస్ రావు ,ప్రకాష్ రావు ,లోవరత్నం ,పలివెల వీరబాబు ,అజేయకుమార్ ,పి.సత్యనారాయణ ,బోడకుండా ,ఎస్. టి .యు. రాష్ట్ర కార్యదర్శి కె వి .శేఖర్ జిల్లా కార్యదర్శి శ్రీను వష్ రావు ప్రసంగించారు .

## నరసరావుపేట పట్టణాన్ని స్వచ్ఛ పట్టణం గా తయారుచేద్దాం....

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట: పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తయారు చేద్దామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పల్నాడు బస్టాండ్ వద్ద చెత్త సేకరించే వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని అందరూ శుభ్రంగా ఉంచాల ని,చెత్త ను ఆరుబయట వేయరాద ని,తడి, పొడి చెత్తను వేరు చేసి మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని,తడి చెత్త నుండి ఎరువు,పొడి చెత్త నుండి విద్యుత్ పొందవచ్చు నని అన్నారు. నేడు మొత్తం 34 వాహనాలు నరసరావుపేట లో ప్రారంభం చేయటం చాలా సంతోషంగా ఉందనీ,ప్రతి 1000 కుటుంబాన్ని కి ఒక వాహనం ఏర్పాటు చేశామని అన్నారు. స్వచ్ఛ నరసరావుపేట నినాదాన్ని మనం నిజం చేద్దాం అని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ,షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ అషాబేగం ఖాజావలి , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్ , కాకుమాను సదాశివ రెడ్డి ,వైఎస్ఆర్సిపి బిసి సెల్ నాయకులు అచ్చు శివకోటి ,మైనారిటీ సెల్ షేక్ సుభాని ,షేక్ రహెమన్ ,షేక్ మాబు ,నాగుల్ మీరా ,కారుమంచి మీరావలి ,షేక్ బాదుల్లా,బత్తుల లతా ,అచ్యుత రావు ,%అని% ఆంజనేయులు ,సయ్యద్ ఖాదర్ భాష గ,షేక్ ఖాదర్ బాషా ,వేముల శివ ,మల్లెల అశోక్ ,రామిశెట్టి కొండ , షేక్ గౌస్ ,పాలపర్తి వెంకటేశ్వర్లు ,ధర్మారావు ,షేక్ హుసేన్ మరియు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలి

### ఎస్ డబ్ల్యూ పిసి ని సక్రమంగా నిర్వహించాలి



ప్రజా పాలన రాజుపాలెం :ఘన వ్యర్ధాల నిర్వహణ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సమిష్టి కృషితో సమన్వయంగా బాధ్యత స్వీకరించాలని శాసన సభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్డిగూడెం, మండల కేంద్రంలోని ఎస్ డబ్ల్యూ పిసిలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,అధికారులతో ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించకపోతే భవిష్యత్తులో అనర్థం తప్పదన్నారు. చెత్త నుండి సంపద తీసుకురాగలిగితే హరిత రాయబారులకు వేతనాలు ఇవ్వడం పెద్ద కష్టం కాదన్నారు. ఇంటి నుండే తడి పొడి చెత్త వేరు గా వస్తుందో అప్పుడే నిర్వహణ సాధ్యమవుతుందని, ప్రజలు కూడా ప్రతినెల వారి వాటా 60 రూపాయలు అందించేందుకు సహకరిస్తారన్నారు. కార్యక్రమంలో.. మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ రావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి,జడ్పిటిసి సభ్యులు దొంతిరెడ్డి సునీత రెడ్డి,సర్పంచ్ లు పులిబండ్ల అశోక్, జరీనా తాజ్, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## అన్నా క్యాంటీన్‌లను తొలగించటం కక్ష సాదింపే



సత్తెనపల్లి ప్రజా పాలన : ఆపారు,కనీసం కోట్లరూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లకోసం నిర్మాణ ములు ఏర్పాటు చేశారు, నేడు కొన్నిచోట్ల శిథిలావస్థకు చేరి కోట్లాది రూపాయలు ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకొని ప్రభుత్వం, ఇదా మీ ప్రజారంజిక పాలన అంటే, ప్రజల సొమ్ము కాబట్టి ఇంత నిర్లక్ష్యమా........సత్తెనపల్లి పట్టణ బీజేపీ నాయకులు.... 01.02.22 తేదీన మధ్యాహ్నం 11.30 నిమిషాలకు సత్తెనపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడువాయి రాములు భవన్ లో ప్రెస్ నోట్ విడుదలచేశారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ కక్ష సాదింపు చర్యలకూడా నిరుపేదల యొక్క అకలి కూడా అడ్డు కాదు అన్నట్లుగా మానవత్వాన్ని కూడా ప్రదర్శించకుండా నిర్దాక్షిణ్యంగా అన్నా క్యాంటీన్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్నా క్యాంటిన్ లను అపి వేసింది అని ,కనీసము పథకాన్ని పేరు మార్చి నిరుపేదల యొక్క ఆకలి తీర్చనా బాగుండేది అని ఇంత కక్ష సాదింపు ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు అని దివ్వెల అన్నారు,దాంతోపాటు ఇన్ని నెలలు గడుస్తున్నా కనీసము కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చించి క్యాంటిన్లకోసం నిర్మాణాలు చేపట్టారు కానీ నేటికీ అవికూడా చాలాచోట్ల శిథిలావస్థకు చేరగా, మరి కొన్నిచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి అని ,వెంటనే ఆ పథకాన్ని అన్నా కొనసాగించండి లేదా ఆ నిర్మాణాలు అన్నా ప్రజావినియోగములోకి తేవాలి అని బీజేపీ పార్టీ పరంగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్టా శంకరరావు, పేరిపోగు విక్టర్,దమ్మలాపాటి వెంకటేశ్వర్లు,వేపూరి వెంకటేశ్వర్లు,పులిపాటి వెంకటేశ్వర్లు, ఛందోలు వెంకట మల్లికార్జునరావు, మురారిశెట్టి కోటేశ్వరరావు, చదువుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ నిరాశ పరచింది...

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట ( ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర బడ్జెట్ లో రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదని. విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను పట్టించుకోలేదని. పోలవరంకు నిధులు లేవు. విశాఖ రైల్వే జోన్ ఊసే లేదని బండారు అన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. నదులు అనుసంధానం మంచిదే. కృష్ణా గోదావరి నదుల అనుసంధాన ప్రక్రియను తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిందని కోనసిమ రైల్వే కల ఎప్పటికీ తీరేనో అని ద్రవ్య లోటు పెరగడం ధరలు పెరుగుదలకు దారి తీస్తుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అభిప్రాయాన్ని తెలిపారు.

## 3న అమరావతి పరిరక్షణ సమితి రౌండ్ టేబుల్ సమావేశం

### కాకినాడ చేరుకున్న అమరావతి పరిరక్షణ సమితి రాష్ట్ర నిర్వాహకులు



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి :అమరావతి రాష్ట్ర రాజధానిగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 3న కాకినాడలో అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ తాటిపాక మధు తెలిపారు. మంగళవారం ఉదయం రౌండ్టేబుల్ సమావేశం కోసం కాకినాడ చేరుకున్న అమరావతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు అరే శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి గద్దె తిరుపతి రావు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాళం భాగ్య రావులను కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అమరావతి కోరుతూ 777 రోజులుగా పోరాటమే ఆయుధంగా తీసుకుని అమరావతి పరిరక్షణ సమితి పోరాడుతుందని మధు అన్నారు. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల గుండె చప్పుడు అమరావతిని ముఖ్య మంత్రి మీనమేషాలు లెక్కించకుండా అమరావతి ఏకైక రాజధాని ప్రకటించే వరకు ఉద్యమం ఆగదన్నారు. భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం అమరావతి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ నేతృత్వంలో లో పార్లమెంటరీ స్థాయి లో రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు ,మాజీ మంత్రులు ,మాజీ ఎమ్మెల్యేలు ,వివిధ ప్రజా సంఘాల నేతలు హాజరవుతున్నారని కావున మిత్రులందరూ సకాలంలో హాజరు కావలసిందిగా కోరుచున్నాను.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పయనం: సర్పంచ్ గుణ్ణం రాంబాబు..

### గుమ్మిలేరులో 10లక్షలరూపాయల నిధులతో దళిత వాడలో సిసి రోడ్లు నిర్మాణం...



ఆలమూరు,(ప్రజాపాలన ప్రతినిది): తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు మండలం గుమ్మిలేరు సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా గుణ్ణం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో, ప్రభుత్వం నుంచి రూ 10 లక్షలు నిధులు కేటాయింపు జరిగింది. ఈ నిధులతో సర్పంచ్ గుణ్ణం రాంబాబు దళితవాడ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో, మూడు సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయిం చేశారు. దీంతో కాలనీలో మూడు రోడ్ల నిర్మాణం గత వారం రోజులుగా శరవేగంగా సాగుతోంది. రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ రాంబాబు పరిశీలించి, స్థానికులతో చర్చించి, వారికి అవసరమైన విధంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టే%శీ%దుకు చర్య లు చేపట్టారు.

## పట్టణంలో సీసీ కెమెరాలను బాగు చేయండి: ఎంఐఎం పార్టీ



నరసరావుపేట, ప్రజాపాలన :నరసరావుపేట, పట్టణం లోని మలమ్మ సెంటర్ లో వున్నా ట్రాఫిక్ సిగ్నల్, మరియు కెమెరా లు,బాగుచేయ్యాలని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది, ఈ సందర్భంగా పార్టీ నాయకులు మస్తాన్ వలి మాట్లాడుతూ నరసరావుపేట పట్టణం లో %జజ% కెమెరాలు పనిచేయడం లేదు అని ఈమధ్య కాలంలో దొంగ తనలు ఎక్కువైన్నాయి అని పట్టణం లో బైక్లు చాలా దొంగ తనల గురి అయినాయి అని తెలిపారు అలాగే పట్టణ పోలీస్ లకు నిఘా నేత్రం పనిచేయకపోవడం తో పోలీస్ కూడా దొంగతనల కేసులను అరికట్టలేకపోతున్నారు తెలిపారు, ముఖ్యంగా మలమ్మ సెంటరులో గత సంవత్సరం నుంచి ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయటం లేక పోలీస్ లతో పాటు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారు అటుగా వెళ్ళాలి అంటేనే ప్రజలు బేంబేలు ఎత్తుతున్నారు తెలిపారు పట్టణ ప్రజలకు మరియు పోలీస్ సిబ్బంది కి ఎంతో అవసరమైన %జ జ% కెమెరాలు మరియు మల్లమ్మ సెంటర్ లో సిగ్నల్ లను వెంటనే బాగుచేయాలనీ నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ గారికి కోరటం జరిగింది, ఈ కార్యక్రమం లో %ఎఆఎ% పార్టీ నాయకులు మరియు, అమరావతి రజక ఐక్య వేదిక కన్వీనర్ ఉదయగిరి వెంకటస్వామి తదితరులు పాల్గున్నారు.

## బాలికపై అఘాయిత్యానికీ నిరసనగా వైసిపి శాంతి ర్యాలీ




పి.గన్నవరం మండలం, ప్రజా పాలన ప్రతినిధి : విజయవాడ భవానిపురం లో 14 సంవత్సరాల బాలికపై టిడిపి నేత వినోద్ జైన్ అఘాత్యానికి నిరసనగా నగరం గ్రామ సచివాలయం వద్ద శాంతి ర్యాలీ ని పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు సోదరుడు పి గన్నవరం నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు మరియు కొండేటి చిట్టిబాబు తనయుడు స్టాలిన్ బాబు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి, నగర మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం చైర్మన్, సొసైటీ సభ్యులు, వైయస్సార్ సిపి నాయకులు, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 02, ఫిబ్రవరి 2022

## జిల్లాల విభజన.. సూత్రమే అశాస్త్రీయం!

పాలనా సౌలభ్యం కోసమంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా కొత్త జిల్లాలను ప్రకటించింది. 13 జిల్లాలను 26గా విభజిస్తూ ప్రాథమిక ప్రకటనను విడుదల చేసింది. దాదాపు ప్రతి జిల్లాను రెండుగా విభజించింది. అయితే ప్రతి జిల్లానూ రెండుగా విభజించాలనేది ప్రభుత్వం పెట్టుకున్న ప్రాతిపదిక కాదు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఒక జిల్లాగా ఉండాలనే ప్రాతిపదికతో ఈ విభజనను చేపట్టారు. ఈ ప్రాతిపదికను ఒకింత పక్కన పెట్టింది మాత్రం అరకు పార్లమెంటు నియోజకవర్గం విషయంలోనే. ఎక్కువ వైశాల్యం ఉన్న అరకు లోక్‌సభ స్థానాన్ని రెండు జిల్లాలుగా విభజించారు. అయితే లోక్‌సభ నియోజకవర్గాల ప్రాతిపదికగా ఏర్పడే ఈ జిల్లాలు ఇదే ప్రాతిపదికను నిలుపుకుంటూ కనీసం మరో పాతికేళ్లయినా ఉనికిలో ఉంటాయా? అంటే లేదనే సమాధానమే వస్తున్నది. ఎందుకంటే ఈ ప్రాతిపదికలోనే పెద్ద తప్పుంది. రాష్ట్ర విభజన జరగగానే తెలంగాణ ప్రభుత్వం కొత్త జిల్లాలను ప్రకటించింది. విమర్శలకు గురయిన ఆ జిల్లాల ఏర్పాటు ప్రాతిపదిక, శాస్త్రీయత ఇప్పుడు అప్రస్తుతం కానీ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నాటి తెలుగుదేశం ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియను చేపట్టలేదు. అయితే అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం గతంలో ఒకసారి జిల్లాల విభజనకు ప్రయత్నించింది. కానీ, '2021 జన గణన పూర్తయ్యేదాకా కొత్త జిల్లాలు ఏర్పాటు కుదరదు!' అని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. దేశవ్యాప్తంగా జనాభా గణనకు కేంద్రం 2020 జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది. జనాభా లెక్కల ప్రక్రియ ముగిసేవరకు గ్రామాలు, పట్టణాల భౌగోళిక సరిహద్దులు మార్చకూడదంటూ ఫ్రీజింగ్ (నిషేధ) ఉత్తర్వులు ఇచ్చింది. ఇది దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తించే నిషేధం! కాగా కరోనా కారణంగా జన గణన పరిమితులతోనే జరుగుతోంది. జిల్లాల విభజనను ఆనాడు పక్కన పెట్టిన జగన్ ప్రభుత్వం అకస్మాత్తుగా మళ్ళీ దాన్ని తెరపైకి తెచ్చింది. ఎంత ఆగమేఘాలపై ఈ విభజన చేపట్టారంటే కేబినెట్ నోట్ తయారు చేసి మంత్రులందరికీ ఆన్‌లైన్‌లో పంపించగా, రాష్ట్ర మంత్రులు కూడా వెంటనే ఆమోదం తెలిపారు. దీంతో 1974 ఏపీ జిల్లాల ఏర్పాటు చట్టంలోని సెక్షన్ 3(5) ప్రకారం భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిపై ఒక గడువు ఇచ్చి ప్రజల అభ్యంతరాలను, సూచనలను కోరారు. అభ్యంతరాలు, సూచనలను ఎవరికి పంపాలి, ఎలా పంపాలి? అనే మార్గాన్ని మాత్రం చెప్పలేదు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యాక, తుది నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్‌లో ప్రకటిస్తారు. కేంద్రం ఫ్రీజింగ్ ఉత్తర్వులు వెనక్కి తీసుకున్నాక జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చట్టప్రకారం కొత్త జిల్లాలకు నోటిఫికేషన్ ఇస్తారని అధికారులు భావించారు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా కొత్త జిల్లాలను ప్రకటించారు. ఇప్పుడు పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా జిల్లాల విభజన జరిగినా 2024 తర్వాత, కేవలం ఐదేళ్లలో, ఆ ప్రాతిపదిక వీగిపోయి, ఎప్పట్లాగే జిల్లా హద్దులు ఒక విధంగా, పార్లమెంటరీ నియోజకవర్గం హద్దులు మరొక విధంగా మారిపోవడం ఖాయం. ఎందుకంటే 2021 జనాభా లెక్కల గణన పూర్తయ్యాక, 2024 ఎన్నికలు కూడా జరిగాక కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యాన పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. దీంతో ఇప్పుడున్న పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్య, వాటి పరిధి 2025 తర్వాత మారిపోతాయి. పెరిగిన జనాభా మేరకు పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్య పెరుగనుంది. ఆ క్రమంలోనూ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగానూ తెలుగు రాష్ట్రాలలో శాసనసభ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరగనుంది. ముఖ్యంగా ఏపీలో ప్రస్తుతమున్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలు 225 శాసనసభ నియోజకవర్గాలు కానున్నాయి. దీంతో ఇప్పుడు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధి ప్రాతిపదికన ఏర్పాటు చేసే జిల్లాలు 2024 తర్వాత ఉండవు. ఇప్పట్లాగే జిల్లా పరిధి ఒకటి, పార్లమెంటరీ నియోజకవర్గ పరిధి మరొకటిగా మారి తీరతాయి. ఈ మాత్రం దానికి మరో రెండేళ్లు వేచి ఉండి ఆ తర్వాత జిల్లాలు పెంచుకుంటే బాగుండేది కదా.ప్రతి లోక్‌సభ స్థానం ఒక జిల్లా అనే ప్రాతిపదికలోనే అశాస్త్రీయత ఉన్నది. చట్ట సభల ప్రతినిధులు వేరు, వారి బాధ్యతలు వేరు. జిల్లా పరిషత్‌లు, జిల్లా కలెక్టర్లు వేరు, వారి బాధ్యతలు వేరు. ఒక లోక్‌సభ సభ్యుడి ప్రతిపాదన, నిర్ణయం, ఓటు మొత్తం రాష్ట్రాన్ని, లేదా దేశాన్ని ప్రభావితం చేస్తాయి. వారు జాతీయ చట్టాలకు కారకులవుతారు. దేశం మొత్తానికి బాధ్యత వహిస్తారు. కానీ జిల్లాలు, జిల్లా పరిషత్‌లు, కలెక్టర్లు స్థానిక స్వపరిపాలనకు పరిమితమై పనిచేయాలి. అందువల్ల ఈ ప్రాతిపదికలో శాస్త్రీయత లేదు. సంకుచితత్వమే ఉంది. ఈ ప్రాతిపదిక ప్రకారం ఒక ఎంపీ జాతీయ విషయాలను పక్కనపెట్టి కేవలం తన నియోజకవర్గానికి, తన జిల్లాకు మాత్రమే కట్టుబడి ఆలోచించాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితిలో ఎంపీ పాత్ర నామమాత్రమవుతుంది. అధికారంలో ఉన్న పార్టీల అధినాయకులే తమకు అనుకూలమైన చట్టాలను రూపొందిస్తారు. ఆయా పార్టీల ఎంపీలకు కూడా ఆయా విషయాలు తెలియకుండా పోతాయి. కేవలం చేతులెత్తి ఆ బిల్లులను ఆమోదిస్తారు. రైల్వే జోన్లు, డివిజన్లు ఒక రాష్ట్రానికి ఎలా పరిమితం కావో, పార్లమెంటరీ నియోజకవర్గాలు కూడా ఒక జిల్లాకే పరిమితమై ఉండవు. జిల్లాలు, శాసనసభ నియోజకవర్గాల పరిధి వేరు, వాటి పరిపాలన తీరు వేరు. లోక్‌సభ స్థాయి చట్టసభల ప్రాతినిధ్యం వేరు. విశిష్టమైన ఈ ప్రత్యేకతను ప్రభుత్వాలు గుర్తించాలి. ఒక పార్లమెంటు నియోజకవర్గం ఒక జిల్లాగా ఉండాలనే ఆలోచనే తప్పు.మరో అశాస్త్రీయ విషయం కూడా ఇందులో దాగి ఉంది. పార్లమెంటరీ నియోజకవర్గం జిల్లాగా ఉండటం అనే ప్రాతిపదిక వెనక ఉద్దేశం 'పాలనను ప్రజలకు చేరువ చేయడం' అయితే, జరిగేది దానికి విరుద్ధం. ఉదాహరణకు కృష్ణా జిల్లాలో విజయవాడ, మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. విజయవాడ నగరాన్ని అర్ధ చంద్రాకృతిలో చుడుతూ విజయవాడ రూరల్ మండలం ఉంది. వాయువ్యాన ఉన్న గొల్లపూడి లాంటి గ్రామాలు మైలవరం నియోజకవర్గంలో ఉన్నాయి. ఉత్తర ఈశాన్యంలో ఉన్న నున్న లాంటి ప్రాంతాలు గన్నవరం నియోజకవర్గంలో ఉన్నాయి. గన్నవరం నియోజకవర్గం మచిలీపట్నం లోక్‌సభ స్థానంలో ఉంది. అంటే ఇక గన్నవరం, నున్న మచిలీపట్నం జిల్లాలో భాగమవుతాయి. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆనుకుని ఉంది నున్న. నున్న ప్రధాన సెంటర్ నుంచి విజయవాడ రైల్వే స్టేషన్ కేవలం 9కి.మీ మాత్రమే. నున్న ప్రజలు విజయవాడలో మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికి రావడానికి కేవలం 20 నిముషాలు. అదే 75 కి.మీ దూరంలో ఉన్న మచిలీపట్నం వెళ్లటానికి గంటన్నర ప్రయాణం. గన్నవరం వారు విజయవాడ రావడానికి 45నిమిషాల ప్రయాణం. మచిలీపట్నం వెళ్లడానికి గంటన్నర ప్రయాణం. ఇది పాలనా సౌలభ్యమా?అందుకే పార్లమెంటరీ నియోజకవర్గ ప్రాతిపదికను తీసి పక్కన పెట్టాలి. జిల్లా కేంద్రానికి చుట్టూ సామీప్యత, ప్రయాణానుకూలత ఉన్న ప్రాంతాలను ఆ జిల్లాలో చేర్చడం శాస్త్రీయం. అంతేకాక, దశాబ్దాలుగా జిల్లాగా కలిసి ఉన్న ప్రాంతాలకు ఒక సాంస్కృతిక ఐక్యత, నేపథ్యం ఏర్పడుతుంది. అందులో ప్రజల మనోభావాలు నిక్షిప్తమై ఉంటాయి. అందుకే జిల్లాల పునర్విభజనను ఎడా పెడా చేయడం సరైంది కాదు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ప్రతిపాదనకు ప్రయత్నించింది. ప్రతి జిల్లాలో పాలనను మరింత మెరుగుపరిచే, పాలనను ప్రజల దరి చేర్చే దిశగా ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ ఆలోచించారు. ఎన్‌టిఆర్ మండలాల ఏర్పాటుతో మూడంచెల పాలనా వ్యవస్థతో పాలనను చేరువ చేశారు. అలాగే వైఎస్ఆర్ నిశితంగా ప్రజాసమస్యలను హాజరవడానికి జిల్లాలో కలెక్టరుకు సహాయకులుగా ఒక జాయింట్ కలెక్టర్ ఉన్న రోజుల్లో, ప్రతి జిల్లాకు ఇద్దరు లేక ముగ్గురు జాయింట్ కలెక్టర్లను ఏర్పాటు చేసి, జిల్లాను సబ్ డివిజన్లుగా చేసి ప్రజలకు చేరువగా పాలన సాగించాలనుకున్నారు. అప్పట్లో అది పూర్తిస్థాయిలో సాధ్యం కాకపోయినా క్రమంగా ఇప్పుడు జిల్లాకు ముగ్గురు జాయింటు కలెక్టర్ల చొప్పున ఏర్పడ్డారు. కానీ నేడు జిల్లాలు 26 అయిన తదుపరి ఒక జిల్లాకు కేవలం ఒకే జాయింటు కలెక్టర్ ఉంటారని ఛీఫ్ సెక్రటరీ చెప్పడం చూస్తే, జిల్లాల విభజన ఉద్దేశం నెరవేరదని అర్థమవుతోంది. కనీసం 2024 ఎన్నికల తదుపరి జరిగే పార్లమెంటరీ– అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన వరకైనా విభజనను వాయిదా వేసుకుంటే మరింత మంచిది.

## మోదీ, బాలల భవ్య భారత స్వప్నాలు

'దేశానికి గొప్ప సేవలు చేసినందుకు జాతీయ స్థాయిలో గుర్తింపుగా ఇచ్చే పద్మ పురస్కారాలపై రాజకీయ బురద చల్లడమేమిటి? సంకుచిత మనస్తత్వం కలవారు మాత్రమే అలా చేస్తారు. వారు ఎవరికోసం మాట్లాడినా, ఎవరు వారితో మాట్లాడించినా తమ స్థాయిని తాము తగ్గించుకోవడమే' సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఈ ఏడాది పద్మభూషణ్ పురస్కార గ్రహీత గులాంనబీ ఆజాద్ అన్న మాటలవి. పద్మ పురస్కారాలపై కాంగ్రెస్ నేతల కువిమర్శలకు ఆజాద్ వ్యాఖ్యలు సరైన జవాబు కాదూ? పద్మ పురస్కారాల విషయంలో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలకు ఆస్కారం లేదని మోదీ ప్రభుత్వం ఎప్పుడో నిరూపించుకుంది. దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న, కశ్మీర్‌లో పిడిపి నాయకుడు ముజఫర్ హుస్సేన్ బేగ్, నాగాలాండ్ కాంగ్రెస్ నేత ఎస్‌సి జమీర్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌లకు గతంలో పద్మ పురస్కారాలను ప్రదానం చేసి తమకు సంకుచిత రాజకీయ దృక్పథం తమకు లేదని మోదీ సర్కార్ నిరూపించుకుంది. ఆ పరంపరలో భాగంగానే ఈ ఏడాది గులాంనబీ ఆజాద్‌తో పాటు సిపిఐ(ఎం) నేత, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యలకు పద్మభూషణ్ పురస్కారాలను ప్రకటించారు. హెూటల్ యజమానులు, వ్యక్తిగత వైద్యులు, వందిమాగధులైన పాత్రికేయులకు పద్మ పురస్కారాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటి విలువను తగ్గించివేశాయి. మోదీ ప్రభుత్వం ఇచ్చిన పురస్కారాల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదు గాక లేదు. దేశానికి నిస్వార్థంగా సేవ చేసిన రాజకీయ నాయకులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానానికి దోహదం చేసిన వారు, సాహిత్య కళారంగాల్లో తమదైన ప్రతిభ కనపరచిన వారు, ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజం కోసం తమ వంతు కృషి చేసే సామాన్యులకు 2015 నుంచీ మోదీ ప్రభుత్వం ప్రకటిస్తున్న పద్మ పురస్కారాలు దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఒకవైపు, కాళ్లకు చెప్పులేకుండా అడవుల్లో చెట్ల సంరక్షణకు, గిరిజనుల కోసం కృషి చేస్తున్న సామాన్యులు మరో వైపు రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్న దృశ్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పద్మ పురస్కారాలకు మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని ప్రజలు భావిస్తున్నారు. కనుకనే ఈ పురస్కారాలకు జనాదరణ పెరిగింది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2013లో పద్మ పురస్కారాలకు కేవలం 1334 దరఖాస్తులు రాగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దరఖాస్తులు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 2022 పద్మ పురస్కారాలకోసం 4,85,122 దరఖాస్తులు వచ్చాయంటే ప్రజలు వాటికి ఎంత విలువ ఇస్తున్నారో అర్థమవుతుంది. ఈ ఏడాది కూడా వాక్సిన్ రంగంలో అద్వితీయ కృషి జరిపి కోట్లాదిమందికి ప్రాణదాతలైన కృష్ణా ఎల్లా దంపతులు, సైరస్ పూనావాలా, భారత ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటిన మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్య నాదెళ్ల, గూగుల్ సిఇఓ సుందర్ పిఛాయ్, భారత పారిశ్రామికరంగానికి విశ్వసనీయతను ప్రసాదించిన టాటా గ్రూప్ సిఇఓ నటరాజన్ చంద్రశేఖరన్ లాంటి వారికి ఒకవైపు, పంజాబ్‌కు చెందిన గుర్మిత్ బావా, యూపీలోని మీర్జాపూర్‌కు చెందిన అజితా శ్రీవాత్సవ నుంచి తెలంగాణకు చెందిన దర్శనం మొగిలయ్య వంటి జానపద కళాకారులకు మరోవైపు పద్మ పురస్కారాలను ప్రకటించారు. అంతే కాదు, కశ్మీర్‌లో ఉగ్రవాదం నుంచి మాదకద్రవ్యాల నుంచి యువతను మళ్లించేందుకు మార్షల్ ఆర్ట్స్‌ను నేర్పించే ఫైజల్ అలీదర్, కార్గిల్‌లో బాల్టీ అనే అరుదైన భాషను కాపాడుతున్న కవి అస్ఘర్ అలీ బరాసత్, అయిదు దశాబ్దాలుగా ఖాదీని ప్రజల్లో వ్యాప్తి చేస్తున్న గాంధేయవాది మజ్జి భాయి దేశాయ్, దక్షిణ భారత గ్రామాల్లో తన జీవితాన్ని పారిశుధ్యం కోసం కృషి చేస్తున్న ఎస్ దామోదరన్, కుష్ఠురోగుల సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రేం సింగ్, అక్షరాస్యత కోసం కృషి చేస్తున్న దివ్యాంగురాలు కెవి రబియా, మణిపూర్‌లో లిబా వస్త్రకళను సంరక్షిస్తున్న 77 ఏళ్ల రెంబమ్ బీనో దేవి, మధ్యప్రదేశ్‌లో బైగా గిరిజన నృత్యకళకు ప్రాచుర్యం కల్పిస్తున్న అర్జున్‌సింగ్ వంటి నిస్వార్థ సమాజ సేవకులను మోదీ ప్రభుత్వం గౌరవించుకున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని భావి భారత పౌరులు కూడా విశేషంగా అభిమానిస్తున్నారు. ఆయనకు ఇటీవల కోటి మందికి పైగా పిల్లలు పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు రాయడమే అందుకు నిదర్శనం. అంతే కాదు, ఆ ఉత్తరాల్లో వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ దేశ భవిష్యత్ పట్ల, దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల ఆ చిన్నారులకు ఎంత విస్తృతమైన అవగాహన ఉన్నదో విశదం చేస్తున్నాయి. ఉదాహరణకు అస్సాంలోని గౌహతికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని రిద్దిమా ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన దేశంగా భారత్ రూపొందాలని, ఉగ్రవాదం నుంచి విముక్తి చెందాలని, నూటికి నూరు శాతం అక్షరాస్యత ఏర్పడాలని, అందరికీ ఆహార భద్రత కల్పించాలని ప్రధానికి లేఖ రాసింది. రైతులు సుసంపన్నంగా, అవినీతికి తావులేని దేశంగా భారత్‌ను చూడాలనుకుంటున్నట్లు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ బాలిక నవ్య వర్మ ఆకాంక్షించింది. రక్షణ రంగంలో భారత్‌ను ప్రధానశక్తిగా మార్చాలని, చంద్రుడిపై భారత్ స్వంత పరిశోధనా స్థావరం ఏర్పర్చాలని, భూమిని కాలుష్యరహితంగా మార్చేందుకు భారత్ ప్రధాన ప్రధాన పాత్ర పోషించాలని చెన్నైకు చెందిన మహమ్మద్ ఇబ్రహీం అనే బాలుడు రాశాడు. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సాహసోపేత మహిళ బికాజీ కామాతో పాటు బయటి ప్రపంచానికి తెలియని అనేకమంది వీరుల గురించి గోవానుంచి లారెన్సియో పరేరా అనే విద్యార్థి రాశారు.చిన్న పిల్లలు కూడా మోదీ మన్ కీ బాత్‌కు స్పందించి లేఖలు రాయడంతో పాటు దేశ భవిష్యత్ గురించి తపన పొందడం ఆయన పట్ల వారికి ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ఈ దేశంలో విద్యార్థులు, యువత నుంచి సామాన్యులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం పట్ల అపారమైన నమ్మకం పెంచుకున్నారు. ప్రతి నెలా చివరి రోజు మోదీ జనంతో సంభాషిస్తూ అనేక స్ఫూర్తి దాయకమైన విషయాలను వారితో పంచుకోవడంపై జనంలో అమితమైన ప్రతిస్పందన కలుగ చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో తన ఇంటిని సాంకేతిక పాఠశాలకోసం అప్పగించిన రాజా మహేంద్ర ప్రతాపసింగ్, తమిళనాడులో కొబ్బరి నీళ్లు అమ్మి పాఠశాల నిర్మాణానికి రూ. లక్షను విరాళంగా ఇచ్చిన తాయారమ్మ, ఐఐటి–బిహెచ్‌యు ఫౌండేషన్‌కు ఏడున్నర కోట్లు విరాళంగా ఇచ్చిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి జయ్ చౌదరితో పాటు అనేక మంది దేశభక్తుల గురించి మోదీ ఈ సంభాషణలో పంచుకున్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతిలోని వైవిధ్యం, ఆధ్యాత్మిక శక్తి గురించి ప్రచారం చేసే వారి గురించి కూడా మోదీ తెలుసుకుని మన ప్రజలకు తెలియజేశారు. అర్జెంటీనాలో భారతీయ సంస్కృతి గురించి, భగవద్గీత, ఉపనిషత్తుల గురించి తెలియచేస్తూ, అనేక వైదిక తాత్విక గ్రంథాలను ప్రచురిస్తున్న హస్తినాపూర్ ఫౌండేషన్ సంస్థాపకురాలు ప్రొ. ఎడా ఎల్ బ్రెక్ట్ గురించి మోదీ మనకు తెలియని అనేక విషయాలు వెల్లడించారు. అంతేకాదు, నిమిషంలో 109 పుష్‌అప్‌లు చేసి రికార్డు సృష్టించిన మణిపూర్‌కు చెందిన 24 ఏళ్ల థౌనా ఓజం నిరంజాయ్ సింగ్ గురించి చెప్పి, శారీరక దృఢత్వాన్ని జీవితంలో భాగం చేసుకొమ్మని ఆయన యువతకు పిలుపు ఇచ్చారు. మోదీ అంటే ప్రేరణ, మోదీ అంటే స్ఫూర్తి. మోదీ అంటే నమ్మకం, మోదీ అంటే ఆత్మాభిమానం, దేశభక్తి.



## ఎన్నికల హామీగా నగదు బదిలీ

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలలో ఓటర్లకు ఉచితాల హామీలను వర్షించడంలో రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయి. ప్రజలు ఇప్పటికే ఉచిత విద్యను పొందుతున్నారుబీ రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్ అందుబాటులో ఉంది. గృహిణులకు ఉజ్వల పథకం ద్వారా వంటగ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నారు. మరి ఈ ఉచితాలు రాజకీయ పార్టీలకు నిజంగా ఓట్లనిస్తాయా? అదేమో గానీ, ప్రజలకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయాన్ని కల్పించేందుకు ఆ ఉచిత హామీలు ఏ మాత్రం తోడ్పడవు. గమనించవలసిన వాస్తవమేమిటంటే ఇది కృత్రిమ మేధ, రోబోల కాలం. ఈ అత్యాధునిక సాంకేతికతలు ఉద్యోగాలను హరిస్తున్నాయి. నోట్ల రద్దు, జీఎస్టీతో, ఉద్యోగాల కల్పవల్లులు అయిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. ఉద్యోగాలు లేనప్పుడు ఆదాయాలు ఎలా సమకూరుతాయి? అలమటిస్తున్న అసంఖ్యాక ప్రజలకు కనీస సంక్షేమం సమకూర్చేందుకు నగదును ఉచితంగా పంపిణీ చేయవలసి ఉన్నది. అయితే ఈ వితరణకు అభ్యంతరాలు తక్కువేమీ కాదు. పేదలకు ప్రత్యక్ష నగదు బదిలీ ప్రభుత్వానికి మోయలేని ఆర్థిక భారమవుతుందనేది మొదటి ఆక్షేపణ. నగదును చెప్పుకోదగ్గ విధంగా పంపిణీ చేసేందుకు అవసరమైన ఆదాయం ప్రభుత్వానికి ఉన్నదా? ప్రభుత్వ వ్యయాలు మూడు రకాలుగా ఉంటాయి. అవి: నగదు పంపిణీ లేదా ధన రూపంలో కాకుండా వస్తు రూపంలో పంపిణీబీ రెండు ప్రభుత్వ వినియోగంబీ మూడు ప్రభుత్వ పెట్టుబడులు. నగదు బదిలీని ముమ్మరంగా జరిపితే ప్రభుత్వ వినియోగం లేదా ప్రభుత్వ పెట్టుబడులను తగ్గించుకోవలసి ఉంటుంది. ప్రభుత్వ వినియోగం తగ్గిపోతే ఉచిత పంపిణీలు సులభసాధ్యమవుతాయి. ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతే ఉచిత పంపిణీలు ఆచరణ సాధ్యం కావు. కనుక నగదు బదిలీ అన్ని విధాల అనుసరణీయం. ఉచితాల పంపిణీ వల్ల పన్ను రాబడి దుర్వినియోగమవుతుందనేది రెండో అభ్యంతరం. నిజానికి పన్ను రాబడిలో అత్యధిక భాగం ఉన్నత వర్గాల వారి నుంచే లభిస్తుంది. పన్నుల ఆదాయాన్ని, ఉచితాల పంపిణీకి ఉపయోగించడమంటే సంపదను ధనికుల నుంచి పేదలకు బదిలీ చేయడమే. సంక్షేమ రాజ్య లక్ష్యం కూడా ఇదే కదా. కార్పొరేట్ సంస్థలు తమ లాభాలలో కొంత భాగాన్ని 'కార్పొరేట్ సామాజిక బాధ్యత' కార్యక్రమాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్దేశిస్తోంది. అదే విధంగా ప్రభుత్వం కూడా తన పన్ను రాబడిలో కొంత భాగాన్ని ప్రజలకు ఉచితంగా అందించాలి. ఈ వితరణ 'కార్పొరేట్ సామాజిక బాధ్యత'ను నిర్వహించడం వంటిదే. ఉచిత పంపిణీలకు సంబంధించి అసలు సమస్యేమిటంటే ఉచిత పంపిణీ ధన రూపంలో చేయాలా లేక వస్తు రూపంలో చేయాలా అనేదే ఉచిత పంపిణీలకు సంబంధించిన అసలు సమస్య. ఎరువులు, ఆహార ధాన్యాలపై సమకూర్చే సబ్సిడీలు వస్తు రూప పంపిణీ కిందకు వస్తాయి. నిర్దిష్ట సరుకుపై ఇచ్చే సబ్సిడీల వల్ల ప్రజలు ఆ సరుకును మరింత అధికంగా ఉపయోగించడానికి దోహదం చేస్తుందనేది వస్తు రూప పంపిణీ వెనుక ఉన్న భావన. ఉదాహరణకు 1960 దశకంలో వరుస కరువులతో దేశంలో తీవ్ర ఆహార కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకై ప్రభుత్వం ఎరువులపై రైతులకు సబ్సిడీలు కల్పించింది. ఈ రాయితీల వల్ల రైతులు మరింతగా ఎరువులను ఉపయోగించి అధిక దిగుబడులు సాధిస్తారనేది పాలకుల భావన. అలాగే ఉచిత విద్యను అందించడం వల్ల పేద తల్లిదండులు తమ పిల్లలను మరింత ఎక్కువగా పాఠశాలలకు పంపుతారని పాలకులు విశ్వసిస్తున్నారు. ఎరువులను విధిగా ఉపయోగించాల్సిన, పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపాల్సిన ఆవశ్యకతను ప్రజలు గుర్తించకపోవడం వల్లే ఈ సబ్సిడీలు కల్పించాల్సిన అవసరమేర్పడిందనేది పాలకవర్గాల భావనగా ఉంది. ఇది పూర్తిగా తప్పుడు అభిప్రాయం, సందేహం లేదు. ప్రజలు మౌలికంగా వివేకవంతులు అని ప్రజాస్వామ్య దార్శనికత విశ్వసిస్తుంది. ఎవరిని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలనే వివేకం ఉన్నవారు అధికోత్పత్తికి ఎరువులు తప్పక ఉపయోగించాలని, అలాగే పిల్లలకు భద్రమైన భవిష్యత్తును కల్పించేందుకై వారికి మంచి విద్యను సమకూర్చాలన్న వాస్తవాన్ని అర్థం చేసుకోలేరా? 1960లలో ప్రభుత్వం సబ్సిడీలు సమకూర్చకపోయినా రైతులు ఎరువులను ఉపయోగించి ఉండేవారని నేను గట్టిగా భావిస్తున్నాను. ఎరువుల వాడకం వల్ల దిగుబడులు పెరిగి అధికాదాయం వస్తుంది కనుక రైతులు తప్పకుండా ఎరువులను ఉపయోగించి ఉండేవారు. వస్తు రూపేణా సబ్సిడీలు కల్పించడానికి కారణం నిర్దిష్ట రీతిలో వ్యవహరించేలా ప్రజలను ప్రోత్సహించడమనేది కానే కాదు. అసలు కారణం ప్రభుత్వ ఉద్యోగులకు సమకూరే లబ్ధి. ఉదాహరణకు ఆహారధాన్యాల కొనుగోలు, నిల్వ, విక్రయంలోనూ, అలాగే ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ కార్డుల విషయంలోనూ ప్రభుత్వోద్యోగులకు అదనపు ఆదాయ అవకాశాలు సమృద్ధంగా ఉంటాయి. కనుక తమ ప్రయోజనాల కోసమే ఉచితాల పంపిణీని వస్తు రూపేణా జరపాలనేది ప్రభుత్వాధికారుల వాదన. వస్తు రూపేణా పంపిణీ చేయాలనే భావనకు స్వస్తి చెప్పి నగదు పంపిణీ చేయడం అన్ని విధాల శ్రేయస్కరం. ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాకు నిర్దిష్ట మొత్తంలో నగదు బదిలీ చేస్తే ప్రజలు ఆ మొత్తాన్ని తమ అవసరాలకు వినియోగించుకుంటారు.సమస్త ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చడానికి ఆదర్శ మార్గం ఆర్థికాభివృద్ధి నమూనాను మార్చి ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో సృష్టించడమే. ఇది సాధ్యంకాని పక్షంలో ప్రజలకు నగదు పంపిణీ చేయాలి. ఆ మొత్తాన్ని తమ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకునేందుకు వారికి సాధికారత కల్పించాలి. వస్తురూపేణా పంపిణీ అనేది అంతిమ పరిష్కార మార్గం మాత్రమే. అయితే, ముందే చెప్పినట్టు, దీనివల్ల అధికంగా లబ్ధి పొందేది ప్రభుత్వోద్యోగులు మాత్రమే. ప్రజలకు నామమాత్ర ప్రయోజనాలే దక్కుతాయి. ఎన్నికల సమయంలో ల్యాప్‌టాప్‌లు, సైకిళ్ళు మొదలైనవి కాకుండా నగదును ఉచితంగా పంపిణీ చేస్తామనే హామీని అన్ని రాజకీయ పార్టీలు ఇవ్వాలి. ప్రత్యక్ష నగదు బదిలీ మాత్రమే సరైన సంక్షేమ విధానం.

# పి.ఆర్.సి. జి.ఓ లను రద్దు చేయాలి

- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000/-లను యివ్వాలి
- సమానపనికి సమానవేతనం అమలు చేయాలి
- సి.పి.ఎస్. రద్దీ చేయాలి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్




రాజమహేంద్రవరం ప్రజా పాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన.పి.ఆర్.సి. జి.ఓ లను రద్దుచేయాలని ఎ.ఐ.టి.యూ.సీ రాష్ట్ర అధ్యక్షుడు కిర్ల కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కిర్ల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంట్టున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగణంగా జీతాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అశుతోష్ మిశ్రా పి.ఆర్.సి. కమిటీ నివేదికను ఉ ద్యోగ సంఘాలకు ఇచ్చి గౌరవప్రదమైన ఫిట్మెంట్ పొందుటకు ఎంతో ఆశగా మున్సిప కార్మికులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఫిట్మెంట్ ఇవ్వకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను, కార్మికులను మరియు సోర్సింగ్ ను నిరాశపరచారని అన్నారు. కేంద్రప్రభుత్వంతో సమానంగా 10 సం?లకు ఒక్కసారి పి.ఆర్.సి. అమలు చేస్తామని చెపుతున్నందున ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉ ద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు ఉద్యమ బాట పట్టారని వివరించారు. అదేబాటలో మున్సిపల్ కార్మికులంతా పయనిస్తు న్నారని అన్నారు. ఫిబ్రవరి ది 07 నుండి కానీ ఆపైన ఏ రోజునుంచైనా సమ్మె చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. పి.ఆర్.సి. జి.ఓ లను రద్దుచేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000/-లను యివ్వాలన్నారు. సమానపనికి సమానవేతనం అమలు చేయాలని కోరారు. సి.పి.ఎస్. రద్దీ చేయాలన్నారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్ లో పనిచేస్తూ 60 సం?లు నిండిన, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల స్థానంలో వారి పిల్లలకు 'ఆప్కోస్' లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పి.హెచ్. వర్కర్లు, నాన్ పి.హెచ్ వర్కర్లు పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 'అప్కాస్'లో చేర్చకుండా ఉ న్నటువంటి కార్మికుల జీతాలను వెంటనే యివ్వాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ 26,000/-లు యివ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్హత లేదా 10 సంవత్సరా లు సర్వీసును బట్టి నైపుణ్యంతో కూడిన వేతనాలు యివ్వాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన, మరణించిన బెట్సోర్సింగ్ కార్మికులకు గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కరోనాతో మరణించిన మున్సిపల్ కార్మికులకు ఎక్స్ గ్రేషియా 50 లక్షలు యివ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని మున్సిపల్ కార్మికులకు రెండు సెంట్లు స్థలమును మంజూరుచేసి, ఇల్లు, కట్టించి యివ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సెలవులను అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సి పాలిటీలు, నగర పంచాయితీలలో జనాభాకు అనుగుణంగా కార్మి కులను పెంచి కార్మికులపై పని భారం తగ్గించాలన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు అర్జిత సెల వులను మంజూరుబి చేయవలసిన దిగా కోరారు.స్థానిక సమస్యలు: తడిచెత్త, పొడిచెత్తలను చేతులతో వేరుచేసే విధానం ఆపాలన్నారు. కార్మికుల కు ఆదివారం శెలవు మంజూరు చేయాలని కోరారు. ఆడవారి తో, కాలువలు, ట్రాక్టర్ సి.ఎన్.జి. ఆటోలు ఎక్కించి పనిచేయిస్తున్నారని వీటిని ఆపాలన్నారు. తడివెత్త, పొడిచెత్త సేకరించేవారికి గౌజ్లు, మాస్కులు తగినంత ఇవ్వాలని కోరారు.కరోన సోకిన వ్యక్తికి సెలవు మంజూరు చేయాలన్నారు. అవసరార్ధమై సి.ఎల్. శెలవు అడిగిన వెంటనే సెలవు ఇవ్వలని కోరారు. ఎండాకాలం ఉదయం 5-30, గంటల కు, శీతాలకాలం, వర్షాకాలం 6-00 గంటలకు మస్తరులు వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పోలయ్య బంగారు వెంకటగిరి వెంకటేశ్వర రావు సఫాయి కర్మచారి కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు సోము శ్రీనివాసరావు నెంబర్వన్ సొసైటీ నాయకులు బంగారు నాగేశ్వరరావు. మీసాల శ్రీనివాస రావు, కార్గింగి శ్రీనివాసరావు, ముత్యాల మురళి కృష్ణ కాకి శారద, ధనాల దుర్గమ్మ, బంగారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు: ఎమ్మెల్యే అంబటి రాంబాబు



రాజుపాలెం : ప్రజా పాలన : ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి 2,250 నుండి రూ.2,500 లకు పింఛన్ పెంచి ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో స్వయంగా ఇంటింటికి తిరిగి 375 మందికి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ..ఎన్ని కష్టాలు వచ్చినా, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తలెత్తినా..ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. పేద ప్రజల లకు అండగా ఉండటం, వారిని ఆదుకోవడం ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఉదయం ఐదున్నర గంటలకే వాలంటీర్ల తోపాటు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారిని పలకరిస్తూ పింఛను అందించారు. వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,వికలాంగుల సాధక బాధలు తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, పింఛన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో.. మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ రావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి,జడ్పిటిసి సభ్యులు దొంతిరెడ్డి సునీత రెడ్డి,సర్పంచ్ జరీనా తాజ్, స్థానిక నాయకులు సాదుల్లా, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్, జానీ, భాష, సుభాని తదితరులున్నారు.

## చింతామణి నాటకం నిషేధం ఎత్తివేయాలి

### ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్య మండలి డిమాండ్



పొన్నూరు ఫిబ్రవరి01( ప్రజా పాలన ప్రతినిధి) ం పొన్నూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయం దగ్గర మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు గని పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 7 జారీ చేసి చింతామణి నాటక ప్రదర్శన నిలుపుదల చేయటం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది డప్పు ,జానపద, గజ్జె కట్టు, రంగస్థల కళాకారులు రోడ్డున పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 7 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 1923 కాళ్ళకూరి నారాయణరావు రాసిన చింతామణి నాటక ప్రదర్శన తో పాటు సినీ కళాకారులు ఎన్టీఆర్, ఎస్వీ రంగారావు లాంటి వారు సినిమాలు కూడా తీయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో కళాకారుల జీవితాలు అగమ్యగోచరం అయ్యాయని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దారు ప్రణతి కి వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి నాయకులు కళాకారులు పాల్గొన్నారు.

# సీతంపేటలో సూర్య నమస్కారాలకు ఘనంగా ఏర్పాట్లు

### 2 నుంచి వచ్చే నెల 6 వరకు నిర్వహణ వెల్లడించిన జక్కంపూడి విజయలక్ష్మి..



రాజమహేంద్రవరం (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి:సకల చరాచర జగత్తుకు దివ్య తేజస్సుతో విరాజిల్లుతున్న ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడికి ప్రీతికరమైన మాఘమాసంలో ఈనెల 2 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు రాజమహేంద్రవరం సీతంపేటలో సూర్య నమస్కారాలు నిర్వహిస్తు న్నట్టు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి వెల్లడించారు.బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ బ్రహ్మత్వంలో మాస దీక్షగా ప్రతీరోజు ఉదయం 7 నుంచి త్రిచ,మహా సౌర, అరుణ, పూర్వక సూర్యారాధన, త్రిచ, మహాసౌర, అరుణ హెూమాలు, మధ్యాహ్నం 3 నుంచి శత చండీ హెూమాలు, రాత్రి 7 గంటలకు కుంకుమార్చన, నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగ శాలలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో జక్కంపూడి విజయలక్ష్మి వివరాలు తెలిపారు. వడలి కుమార్ శర్మ గత ఐదు సంవత్సరాలుగా కొంతమూరులో సూర్య నమస్కారాలు నిర్వహించేవారని అయితే ఈ ఏడాది లోక కళ్యాణార్థం నగరంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. నెల రోజుల పాటు ఈ క్రతువు జరుగుతుందని, ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడని తెలిపారు. నగరంలో సూర్య దేవాలయం నిర్మాణం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామ న్నారు. సూర్యుడి అనుగ్రహంతో దేన్నైనా జయించవచ్చని,కరోనా మహమ్మారి తొలగిపోయి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలనే లక్ష్యంతో ఈ సూర్య నమస్కారాలు,శత చండీయాగం నిర్వహిస్తున్నట్టు వివరించారు. కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలోచన చేసినప్పటికీ ఓమిక్రాన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే ఏడాదికి మార్పు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములపై సూర్య భగవానుడి అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు. కుమార్ శర్మ మాట్లాడుతూ సూర్య తీర్థం స్వీకరిస్తేనే సంపూర్ణ ఫలం సిద్ధిస్తుందన్నారు. ఏకాదశి రోజున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామని, హేలక్ష్మి అనుగ్రహం దక్కేందుకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఒక మంది ఆధ్యాత్మిక వాతావరణంలో యాగశాల నిర్వహణ జరుగుతోందని ప్రజలందరూ సూర్య భగవానుడిని దర్శించుకుని తీర్థం తీసుకోవాలని కోరారు. దైవశక్తి వల్లనే ఎటువంటి అపాయాలైనా, మహమ్మారులైనా తొలగుతాయని అందుకే అందరూ నమ్మి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసారు. బుధవారం ఉదయం 7 గంటలకు ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం దంపతులచే యాగ సంకల్పం జరుగుతుందన్నారు. మార్చి 6వ తేదీ ఆదివారం సూర్య కళ్యాణ మహెూత్సవం, మహా పూర్ణాహుతి అవభృదస్నానం, అన్నసమారాధన ఉంటుందని వివరించారు. లోకోపద్రవశాంతికై సకల జనులకు శ్రేయస్సుకు పొందేందుకు చేస్తున్న ఈ సంకల్పంలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని కోరారు. ఆహ్వాన కమిటీ తరపున యేడిద వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న ఈకార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేసారు. దేశిరెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యేడిద వెంకటేష్ను అభినందించారు. సమావేశంలో వడలి నాగ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లలకు అవగాహన

చందోలు(పిట్టలవాని పాలెం) ప్రజాపాలన :ప్రస్తుత తరుణంలో విజృంభిస్తున్న కరోనా వైరస్ పట్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని చందోలు పి.హెచ్.సి వైద్యురాలు నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చందోలు పీహెచ్సీలో ఏఎన్ఎం ఆశావర్కర్లు కోవిడ్, ఫీవర్ సర్వే ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందోలు పిహెచ్సి పరిధిలో ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు ఇంటింటా తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయలన్నారు.ఈ కార్యక్రమంలో మండల హెల్త్ సూపవైజర్ నరసింహారావు, రూతమ్మ, కే. నాగేశ్వరావు పాల్గున్నారు.

## అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలపై టీడీపీ ది అలుపెరుగని పోరాటం...



రావులపాలెం, :రెండున్నర ఏళ్ళుగా ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకే పలువురు టీడీపీ నేతలుపై కేసులు బనాయించారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. రావులపాలెం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు ఆధ్వర్యంలో అమలాపురం పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, పార్లమెంటు టీడీపీ కార్యదర్శి మాసాబత్తుల ఆనంద రావు, కొత్తపేట నియోజకవర్గం టీడీపీ రైతు విభాగం అధ్యక్షులు జక్కంపూడి వెంకటస్వామి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కాసా విజయసాగర్, రావులపాలెం పార్టీ అధ్యక్షుడు పడాల బులికొండారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు మేడపాటి కాసురెడ్డి ఉన్నారు.కొత్తపేట మండలం వానపల్లి.లంక, వాడపాలెం -నారాయణలంక, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామాలలో అక్రమ మట్టి,ఇసుక తవ్వకాలను అడ్డుకున్నది తెలుగు దేశం పార్టీ..న్యాయ స్థానాన్ని ఆశ్రయించి స్టే తీసుకొచ్చింది తెలుగు దేశం పార్టీ నే అన్నారు. రావులపాలెంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకే 20 మంది టీడీపీ నేతలుపై అక్రమంగా కేసులు బనాయించారన్నారు. అధికార వైసీపీ దురాగతాలను ఎండగట్టడంలో తెలుగు దేశం పార్టీ, నేతలు కొత్తపేట నియోజకవర్గంలో ముందున్నారని,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను అడ్డుకోవడంలో ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం పార్టీ అన్ని ప్రతిపక్ష పార్టీలు కలసి రావాలని కోరుకుంటోందని అన్నారు.రావులపాలెంలోని గౌతమీ గోదావరీ పరివాహక ప్రాంతంలో మట్టి దోపిడీ జరుగుతుందని జనసేన పార్టీ శ్రేణులు ఆందోళన చేయడం హర్షణీయం అన్నారు.తెలుగు దేశం పార్టీ మట్టి, ఇసుక దోపిడీపై పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా అధికారులుకు ఫిర్యాదులు చేసింది.. స్పందన కార్యక్రమంలోను పార్టీ నేతలు నాలుగు మండలాలలోను అధికారులుకు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ చేశామన్నారు.జనసేన అధినేత అధికార వైసీపీ నేతలపై, ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. జనసైనికులు నిబద్ధతతో వారి నాయకుని అడుగు జాడలలో నడుస్తున్నారు,. అవినీతి మయమైన వైసీపీని ఆ పార్టీ నేత పేరు కూడ ఉచ్ఛరించని వారు తెలుగు దేశం పార్టీపై అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారు అని టీడీపీ నేతలు దుయ్యబట్టారు.తనపై వచ్చిన అపవాదును కప్పిపుచ్చుకోవడానికే ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.కొత్తపేట నియోజకవర్గంలో పోటీ చేసిన జనసేన అభ్యర్థి తెలుగు దేశం పార్టీపై నిరంతరం బురద జల్లుతున్నారు.. వారు ఎవరి ప్రయోజనాలు కోసం పని చేస్తున్నారో నియోజకవర్గంలో అందరికీ తెలిసిన విషయమేనని మండి పడ్డారు. వాటాలు పంచుకోవాల్సిన ఖర్మ తెలుగు దేశానికి పట్టలేదని టీడీపీ నాయకులు అన్నారు.. అధికార వైసీపీతో అంటకాగుతున్న వారు తెలుగు దేశం పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాని నియోజకవర్గంలో కాని వైసీపీ పార్టీ మాకు ప్రత్యర్థి ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై తెలుగు దేశం పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతుంది.. వ్యక్తి గత ఎజెండాతో బండారు శ్రీనివాస్ తెలుగు దేశం పార్టీపై అసంబద్ధ ఆరోపణలు చేయుడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రావులపాలెం మండల టీడీపీ నాయకులు పేర్కొన్నారు..

## న్యాయమే గెలిచింది....

## వాడపల్లి వెంకన్న భూములు వెంకన్నకే



ఆత్రేయపురం, (ప్రజాపాలన ప్రతినిది) :తూర్పుగోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం , వాడపల్లి గ్రామం , వాడ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హక్కు భక్తుమైన వాడపల్లి గ్రామ సర్వే నెం.27/2 లో య.2.60 సెంట్లు, సర్వే నెం.48/4%ఝ% లో య.4.61 సెంట్లు వెరసి య.7.21 సెంట్లు భూమి కొన్ని దశాబ్దాలుగా న్యాయస్థానం పరిధిలో ఉంది. వాదోపవాదనలు అనంతరం పిర్యాదు దారుల వాదన చెల్లదని, సదరు భూమివాడపల్లి వెంకన్న దేవస్థానమునకు చెందునని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. తీర్పును అనుసరించి ఆత్రేయపురం తాసిల్దార్ రామకృష్ణ, ఆత్రేయపురం పోలీసు సిబ్బంది సమక్షంలో సదరు భూమిని ఈరోజు ది.01.02.2022 మంగళవారం స్వాధీనం చేసుకొనడమైనదని ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమేష్ రాజు, అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవస్థానం సూపర్డెంట్ రాధాకృష్ణ, జూనియర్ రెసిడెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు..

## చీరాల ప్రాంత వైద్యునికి అంతర్జాతీయ ఖ్యాతి



చీరాల(ఒంగోలు) : చీరాల మండలం దేవాంగపురికి చెందిన, ప్రముఖ గుండె శస్త్రచికిత్స వైద్యులు డాక్టర్ సజ్జ లోకేశ్వరరావు భారతదేశంలో బీటింగ్ హార్ట్ సర్జరీల మీద అధ్యయనం చేసి, సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయస్థాయి ప్రశంసలు లభించాయి.మన దేశంలో ఎక్కువగా బీటింగ్ హార్ట్ సర్జరీలు జరుగుతుంటాయి. డాక్టర్ సజ్జ లోకేశ్వరరావు ఏడుగురు వైద్య బృందంతో కలిసి, ఈ అంశంపై భారతదేశం లోని ప్రధాననగరాల్లో అధ్యయనం చేసి ఆ పత్రాన్ని రూపొందించారు.ఈ అధ్యయన ఫలితాలను లండన్ కు చెందిన "ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ సర్జరీ" ఫిబ్రవరి సంచికలో ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ అంశంపై చేసిన 16 అధ్యయనాల్లో ఇది ఒకటిగా గుర్తింపు పొందడం భారతదేశం గర్వించదగ్గ విషయం. అన్నింటికీ మించి అంతటి ప్రముఖ వైద్యుడు చీరాల వాసి కావడం చీరాల చరిత్రలో సువరా?క్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

## రాజమండ్రి రూరల్ మండలం కాతేరు పంచాయతీ పరిధిలోని గణపతి నగర్ లో ఆకస్మిక పర్యటన చేసిన, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



రాజమహేంద్రవరం రూరల్: ప్రజా పాలన ప్రతినిధి :కాతేరు పంచాయతీ లో గణపతి నగర్ ప్రాంతంలో చందన నాగేశ్వర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ గణపతి నగర్ పర్యటన లో స్థానిక మహిళలు సమస్యలను చందన నాగేశ్వర్ దృష్టి కి తీసుకువొచ్చారు. ముఖ్యంగా శానిటేషన్ డ్రైనేజీ మరియు రోడ్ల నమస్యల మరియు వందుల బెడద గురుంచి నాగేశ్వర్తెలుయజేశారు. చందన నాగేశ్వర్ స్పందిస్తూ వెంటనే కాతేరు పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు గారికి సమస్యలును వివరించి రేపటి లో గా గణపతి నగర్ ప్రాంతంలో డ్రైన్లు మరియు రోడ్ల మీద చెత్తను తొలగించాలని ఆదేశించారు. ఇంటి ఇంటికి తడి చెత్త పొడి చెత్త విడిగా ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, మనం అందరం కలిసి మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే వాటిని నిరోధించవచ్చని స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమాక సునీల్, జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు పడాల వీరభద్రరావు, వెల్లల నాగార్జున, పి. హరి దీపక్ తదితరులు పాల్గొన్నారు...

## మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఎందుకు..?

**తెలుగుదేశం పార్టీ చీరాల మహిళా విభాగం అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజని**



చీరాల(ఒంగోలు) : మహిళలకు రక్షణ కల్పించలేని, వారిపై జరిగే అరాచకాలు,ఆపలేని వైసిపిప్రభుత్వం ఉండి,ఉపయోగంఏమిటని.? తెలుగుదేశంపార్టీ చీరాల మహిళావిభాగంఅధ్యక్షురాలు కొమ్మనబోయిన రజని ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టటం లో, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో, రాష్ట్రపార్టీ మహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత చేపట్టిన నిరాహారదీక్షకు, సంఘీభావంగా చీరాల నుండిపలు వాహనాలలో పెద్దసంఖ్యలో మహిళలు నారీసంకల్పదీక్షకు తరలి వెళ్లారు. తొలుత ఈపురుపాలెం నుండి ర్యాలీగా బయలుదేరి, ప్రధాన వీధుల గుండా నినాదాలు చేసుకుంటూ, చీరాలఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించి నియోజకవర్గ టిడిపి మహిళాప్రతినిధులు,చీరాల దాటినప్పటి నుండి,పలు వాహనాల్లో దీక్షలో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మహిళలకు రక్షణ లభిస్తుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నాంటేలా చేసి, మద్యపానాన్ని ఏరులై పారేలాచేస్తూ,మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి అనుభవించేలా, ఈ ప్రభుత్వం తుగ్లక్ పాలన చేస్తుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి చేసేంతవరకూ విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చీరాల నియోజకవర్గ మహిళా కార్యవర్గ అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజని, ప్రధానకార్యదర్శి బుర్రాకవిత,ల నెతృత్వంలో, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో జరిగే నారీసంకల్పదీక్షకు, లావణ్యప్రభ , బుద్ది దుర్గామల్లేశ్వరి , శాంతమ్మ, శివనాగేశ్వరి , పద్మజా కమల, జె.కుమారి, శివకుమారి, రాజేశ్వరి, శివకుమారి, లలిత, రాజరాజేశ్వరి, నాగేంద్రమ్మ, వేముల వెంకాయమ్మ, కె.కోటేశ్వరి , మునిలక్ష్మి, తదితర పెద్ద సంఖ్యలో టిడిపి మహిళానాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ఫెన్సింగ్‌ను తొలగించి, నిర్మించిన వారిపై,తగినచర్యలు తీసుకోవాలి

**- వివాదాస్పదంలో నిర్మించిన ఫెన్సింగ్ తొలగించాలని విజ్ఞప్తి**
**- వివాద స్థలంలో ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి**



చీరాల(ఒంగోలు) : ఏకేపీ కాలేజీ వెనుక వైపు స్మశానం ప్రక్కన, వివాదంలో ఉన్న స్థలంలో నిర్మించిన ఫెన్సింగ్ తొలగించాలని, కొత్తపేట పంచాయతీ కార్యదర్శి కి ప్రసాద్‌నగరం, ఐ.ఎల్.టి.డి.కాలనీ, వివేకానంద నగర్ కాలనీ, సాయి కాలనీ వానులు విజ్ఞప్తి చేశారు. గత 20సంవత్సరాలుగా, హైకోర్టులో ఆ స్థలంపై వ్యాజ్యము నడుస్తున్నదని, అటువంటి స్థలంలో, కొందరు వ్యక్తులు ఫెన్సింగ్ నిర్మించారని, వారు కార్యదర్శికి తెలిపారు. ఆ ఫెన్సింగ్ ను తొలగించి, నిర్మించిన వారిపై, తగినచర్యలు తీసుకోవాలని వారు కోరారు. పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన వారిలో, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, మాజీ ఎంపిటిసి దార్ల శాస్త్రి, శంభు ప్రసాద్, పాకల శ్రీను, రమేష్, కసుకుర్తి బాబు, వడ్లమూడి శ్రీను, పేరాల.జనార్ధన్, మార్పు దానియేలు, చిట్టిరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జన్ సాహస్ సేవలు బహు ప్రశంసనీయం

రాజమహేంద్రవరం (సిటీ )ప్రజా పాలన ప్రతినిధి :జిల్లావలస కూలీల వనరుల కేంద్రం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 1న జరిగిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి రాజమహేంద్రవరం స్మార్ట్ సిటీ చైర్మన్ చందన నాగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం లో జన్ సాహస్ సంస్థ సాధించిన అభివృద్ధి ని ఫోటో ఎగ్జిబిషన్‌రూపంలో స్థానికంగా కాతేరు లో ఉన్న జన్ సాహస్ యొక్క జిల్లావలస కూలీల వనరుల కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి స్మార్ట్ సిటీ చైర్మన్ చందన నాగేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్ సాహస్ సంస్థ సాధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను వాటి ఫలితాలను స్టేట్ కో ఆర్డినేటర్ డానియెల్ మరియు జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్ పట్నాయక్ వివరించారు. ఈ

**ఫోటో ఎగ్జిబిషన్ లో చందన నాగేశ్వర్**



సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ, వలస కూలీల కోసం ప్రత్యేకంగా ఈ సంస్థ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు చాలా అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా ఛత్తీస్ ఫుడ్ నుండి వచ్చి, ఇటుక బట్టి లో పని చేస్తున్న కుటుంబానికి బకాయి వేతనాలను ఇప్పించడం లో జన్ సాహస్ చొరవ ను అభినందించారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘ వ్యవస్థాపకుడు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా జన్ సాహస్ అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఫోటో గాలరీ ద్వారా సూచించడం బాగుందన్నారు. మరియు దేశ వ్యాప్తంగా ఉన్న వలస కూలీలు టోల్ ఫ్రీ సేవలను 18002000211 ద్వారా వినియోగించుకోవాలని కోరారు. జన్ సాహస్ సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ వి.యెస్. డానియెల్ మాట్లాడుతూ జన్ సాహస్ నిరంతరం వలస కూలీల సామాజిక భద్రత కోసం పని చేస్తుందని, మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రజలలోకి మా టీమ్ తీసుకెళ్తున్నారని తెలిపారు. జిల్లా కో ఆర్డినేటర్ పి. దుర్గాప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా తమ సంస్థ 12 రాష్ట్రాల్లో 100 జిల్లాల్లో పని చేస్తుందని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో అనేక అవగాహన కార్యక్రమాలు ద్వారా వలస కార్మికులకు మరియు అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను చేరవేయుటలో తమ సంస్థ కృషి చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఈ శ్రమ్ కార్డును అసంఘటిత రంగ కార్మికులకు అందించడంలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నామని ప్రసాద్ పట్నాయక్ తెలిపారు. ఈ శ్రమ్ పథకం లో నమోదు చేసుకున్నవారికి రెండు లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు ఇటీవల తీసుకొచ్చిన ఈ శ్రమ్ పథకం కార్డులను స్థానికంగా గణపతి నగర్ లో 150 మందికి ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి స్మార్ట్ సిటీ చైర్మన్ చందన నాగేశ్వర్, జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘ వ్యవస్థాపకుడు వడాల వీరభద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్లాల నాగార్జున, కార్యదర్శి పి. హర దీపక్, కాతేరు పంచాయతీ సెక్రటరీ పవన్ కుమార్, జన్ సాహస్ సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ వి.యెస్. డానియెల్, జిల్లా కో ఆర్డినేటర్ పి. దుర్గాప్రసాద్ పట్నాయక్, ఫీల్డ్ ఆఫీసర్ రాజా, జన్ సాతిలు సాయి వెంకట్, తేజ, రాజు లు పాల్గొన్నారు.

# టీడీపీ నేత ఘాతుకంపై చంద్రబాబు నోరు విప్పాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ,,ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో టీడీపీ నేత వినోద్ జైన్ ఘాతుకంపై సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విద్యార్థిని ఆత్మహత్యకు కారకుడైన వినోద్ జైన్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో 1వ డివిజన్ ఉలవచారు కంపెనీ వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి వినోద్ జైన్ ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండిస్తుంటే.. చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం సిగ్గుచేటని మల్లాది విష్ణు అన్నారు. నారీ సంకల్ప దీక్ష చేసే అర్హత చంద్రబాబుకు కానీ, తెలుగుదేశం పార్టీ నేతలకు కానీ లేదని స్పష్టం చేశారు. నిజానికి బాబు పాలనలో మహిళలపై జరిగిన నేరాలకు అక్కచెల్లెమ్మలు దీక్షలు చేయాలని మల్లాది విష్ణు అన్నారు. మహిళల భద్రత కోసం జగనన్న ప్రభుత్వం 18 దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రతి వార్డు సచివాలయంలో మహిళ పోలీసును నియమించడం జరిగిందన్నారు. మొత్తం వాలంటీర్లలో 53 శాతం మహిళలకే కేటాయించినట్లు వివరించారు. దేశంలోనే ఒక విప్లవంగా దిశ యాప్ ను రూపొందించి.. ఇప్పటివరకు కోటి మంది డౌన్ లోడ్ చేసుకునేలా ప్రజలలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మహిళలపై నేరాల విచారణకు సంవత్సరాల తరబడి సమయం పడితే.. ఈ ప్రభుత్వంలో 42 రోజులకు తగ్గిందన్నారు. మహిళ ఫిర్యాదులపై నకాలంలో స్పందించడంతో నిందితులకు తగిన శిక్ష పడుతోందని మల్లాది విష్ణు అన్నారు. కనుక ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత తెలుగుదేశం నేతలకు




లేదన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అకృత్యాలకు, బాలిక మరణానికి ముందుగా చంద్రబాబు మహిళలను బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొండా మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మండాది వెంకట్రావు, కె.రమణి, చంద్రలీల, సత్యవతి, వరలక్ష్మి, రమణ, అనురాధ, యలమంద, నాగరాజు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేదు: జిల్లా జెడి. విజయభారతి



పొన్నూరు ఫిబ్రవరి 01( ప్రజా పాలన ప్రతినిధి) :జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయభారతి అన్నారు. మంగళవారం తెదేపా నాయకులు ఎరువుల కొరత ఉందని ఆందోళన చేపట్టిన నేపథ్యంలో ఆమె పొన్నూరు ఎ డి ఎ కార్యాలయానికి వచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెనాలి డివిజన్ తోపాటు జిల్లాలో జొన్న మొక్కజొన్న పంటలకు ఎరువుల కొరత లేదని ఆమె స్పష్టం చేశారు . తెనాలి, పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలో మొక్కజొన్న ,జొన్న అధికంగా రైతులు సాగు చేశారన్నారు. ఈ ప్రాంతంలో ఎరువులు 30 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 41.500 మెట్రిక్ టన్నుల ఇప్పటికే ఆర్.బి కేంద్రాలతో పాటు ప్రైవేటు ఎరువుల దుకాణాలు, పి ఎస్ సి ఎస్ లకు సరఫరా అందించామని తెలిపారు. పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే 16 వేల మెట్రిక్ టన్నులు ఆర్ బి కే కేంద్రాలతో అందించినట్లు పేర్కొన్నారు. గత నెలలో అకాల వర్షం కారణంగా రైతులు యూరియా అధిక మోతాదులో వాడారని అన్నారు. జొన్న, మొక్కజొన్న పంటలకు పరిమితి ప్రకారమే ఎరువులు వాడాలని సూచించారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించే వారిపై అధిక ధరలు ఆమె దుకాణాలపై చర్యలు తప్పక తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఎ సి హెచ్. తిరుమలదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## లేచింది.., నిద్ర లేచింది మహిళాలోకం...,వెల్లువెత్తిన నిరసన

**టిడిపి కేంద్రకార్యాలయంలో నారీసంకల్పదీక్షకు భారీగా తరలివెళ్లిన మహిళలు**
**వైసిపి ప్రభుత్వ వైఖరి పట్ల, వెల్లువెత్తిన నిరసన**
**అరాచకాలను ఆపలేని.. ప్రభుత్వం ఎందుకు దండగ..?**
**అందరికీ పెద్దదిక్కుగా ఉండే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యం**
**తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తాం**



చీరాల(ఒంగోలు) : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వంలో, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు, అహర్నిశలు శ్రమిస్తామని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సౌజన్య, పర్చూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సరస్వతమ్మలు చీరాల నియోజకవర్గం నుండి టిడిపి మహిళా కార్యవర్గ అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజనిస్పష్టం చేశారు. జగన్ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని, అటువంటి రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేసి, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసి, ప్రజలకు ప్రశాంతమైన,రామరాజ్యం లాంటి పాలన అందించడమే లక్ష్యంగా,కృషి చేస్తామ న్నారు. బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరిసాంబశివరావు నాయకత్వంలో, ఎమ్మెల్యే ఏలూరి పిలుపు మేరకు, బాపట్ల పార్లమెంటుపరిధిలోని నియోజకవర్గాలలోని, అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశంపార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు స్వఛరేదంగా, తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయంలో జరుగుతున్న నారీసంకల్పదీక్షకు సంఘీభావం తెలిపేందుకు తరలి వెళ్లారు. చీరాలనియోజకవర్గం నుండి టిడిపి మహిళాకార్యవర్గ అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజని, ప్రధానకార్యదర్శి బుర్రా.కవితల ఆధ్వర్యంలో, పెద్ద సంఖ్యలో నియోజకవర్గపరిధిలోని మహిళలు తరలివెళ్లారు. పర్చూరు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సౌజన్య ఆధ్వర్యంలో, భారీసంఖ్యలో యద్దనపూడి, పూనూరు నుండి, పర్చూరు నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు సరస్వతమ్మ ఆధ్వ ర్యంలో, పర్చూరు, వీరన్నపాలెం అన్ని మండలాల నుండి, భారీసంఖ్యలో మహిళలు నినాదాలు చేసుకుంటూ, పలువాహనాలలో సంకల్ప దీక్ష లో పాల్గొనేందుకు వెళ్లారు. తొలుత కేంద్ర కార్యాలయం ఆవరణలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మహిళావిభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితకు, సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు.

## చీరాలలో టీ, ట్రీ షాప్ ప్రారంభించటం అభినందనీయం.- ప్రముఖ సినీ నటులు అజయ్ ఘోష్



– కొట్లబజార్‌లో,100రకాల టీ లు అందించే, టీ, ట్రీ షాపు ప్రారంభం

చీరాల(ఒంగోలు) : సౌత్ ఇండియన్ కాఫీగా పేరు పొందిన కుంభకోణం కాఫీ లభించేలా, అంతకుమించి 100రకాల టీ లు అందించేం దుకు, టీ, ట్రీ షాపు ప్రారంభించడం అభినందనీయమని, ప్రముఖ సినీ నటులు అజయ్ ఘోష్, నిర్వాహకులను అభినందించారు. చీరాల కొట్లబజార్‌లో సినీ నిర్మాత,రచయిత తన్నీరు. రాంబాబు ఆధ్వర్యంలో, సినీనటులు, వేటపాలెం నివాసి అజయ్‌ఘోష్ చేతులమీదుగా టీ, ట్రీ షాప్ ను ప్రారంభించారు. అజయ్ ఘోష్ మాట్లాడుతూ, టీ, ట్రీ షాప్ నందు వందరకముల టీ లభ్యమౌతుందని,ముఖ్యంగా కుంభకోణం కాఫీ అత్యంత రుచి కలిగి ఉంటుందన్నారు. ఏ వ్యాధులు రాకుండా, ఏ టీ త్రాగాలో, ఇక్కడ చెప్తారని నిర్వాహకులు, టీ, ట్రీ షాప్ ప్రత్యేకత ల, వివరాలు వెల్లడించారు. టీ, ట్రీ షాప్‌ను, మా చీరాలలో ప్రారంభించడానికి, ఆహ్వానించిన సినీరచయిత, నిర్మాత తన్నీరు రాంబాబు కి, కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని అజయ్ ఘోష్ అన్నారు. తొలుత టీ ట్రీ షాప్ ప్రారంభించి, అనంతరం షాప్ నిర్వాహకులు, స్థానికుల తో కలిసి టీ, స్నాక్స్ తీసుకొని, కొద్దిసేపు సరదాగా ముచ్చట్లు చెపుతూ, సినీ నటులు అజయ్ ఘోష్ చీరాల పట్టణంలో సందడి చేశారు.

## టిడిపినేత వేధింపులవల్ల మైనర్‌బాలిక ఆత్మహత్యకు పాల్పడితే, చంద్రబాబు ఏం చేస్తున్నారు - చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని



చీరాల(ఒంగోలు) : అన్నెంపున్నెం ఎరుగని ఒక బాలిక, టిడిపి నేత వేధింపుల వల్ల ఆత్మహత్యకు పాల్పడితే, చంద్రబాబు ఏం చేస్తున్నారని, చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని నిలదీశారు. ఒక మైనర్ బాలిక ఆత్మహత్యకు కారకుడైన, విజయవాడ నగర టీడీపీ నాయకుడు వినోద్ జైన్ ను, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, చీరాల నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష?మోహన్ ఆధ్వర్యంలో, రాత్రి అంబేద్కర్ సర్కిల్ లో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందరరేగా వినోద్ జైన్ చిత్ర పటాలను తగలబెట్టారు. చీరాల ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రిగోరి ఈ సందరరేగా మాట్లాడుతూ, అకారణంగా జగన్ ప్రభుత్వంపై ఎప్పుడు బురదజల్లే టీడీపీ అధినేత చంద్రబాబు, ముందు తమ పార్టీ నేతల కీచకపర్వాన్ని గమనించాలన్నారు. చంద్రబాబు దళిత గురువింద గింజ తత్త్వమని, తన పార్టీలోని లోపాలు ఆయనకు కనిపించవని చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని ఎద్దేవా చేశారు. కౌన్సిలర్లు పాపిశెట్టి సురేష్ నాయుడు, సల్లూరి సత్యానందం, మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్, పార్టీ నాయకులు తమ్మన పవన్ కుమార్, వెంకీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లాకేంద్రంగా చీరాల, కుదరని పక్షంలో చీరాల-బాపట్లను కలిపి, గ్రేటర్ కార్పొరేషన్ చేయాలి

**– చీరాల జిల్లాకేంద్ర సాధనసమితి జెఎసి కన్వీనర్ డాక్టర్.తాడివలసదేవరాజు**

చీరాల(ఒంగోలు) : నూతన బాపట్లజిల్లాలో చీరాలను జిల్లాకేంద్రంగా చేయాలని, కుదరనిపక్షంలో,చీరాల-బాపట్ల కలిపి, గ్రేటర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, చీరాల-బాపట్ల మద్యలో వైద్యశాల, కలెక్టర్ఆఫీస్, ఎస్పీఆఫీస్ ,స్పెషల్ఎకనామిక్ జోన్ మరియు జిల్లా కోర్టులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రానైట్ రంగంను కలిగివున్న, సంతనూతలపాడు నియోజకవర్గాన్ని,బాపట్ల పార్లమెంట్ జిల్లాలోనే ఉంచాలని, చీరాల జిల్లాకేంద్ర సాధనసమితి జెఎసి కన్వీనర్ డాక్టర్.తాడివలనదేవరాజు డిమాండ్ చేశారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా, 26 జిల్లాలను ఏర్పాటు చేస్తున్నందుకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, నూతన బాపట్ల పార్లమెంట్ జిల్లాలో, చీరాల ప్రాంత అభివృద్ధికి సముచిత స్థానాన్ని కల్పించడానికి, సలహాలను, సూచనలను, చీరాల ప్రజల ఆకాంక్షలను మరియు డిమాండ్స్‌ను ముఖ్య మంత్రి, పార్టీ పెద్దలు, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.చీరాల అభివృద్ధికి కమిటీని కూడా ఏర్పాటుచేయాలని



తెలిపారు. చీరాలకేంద్ర జిల్లాసాధన జేఏసీసభ్యులు జనసేనజిల్లా కార్యదర్శి గూడూరిశివరామప్రసాద్, సిపిఐ కార్యదర్శి మేడా వెంకట్రావు, బీసీనాయకులు వూటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంగా చీరాలవచ్చినట్లయితే, 20 సంవత్సరాలఅభివృద్ధిని ముందుగా పొందవచ్చని, ముందుచూపుతోనే గత రెండు సంవత్సరాలుగా, వివిధరకాల కార్యక్రమాలునిర్వహించి, అదేవిధంగా రాష్ట్ర మంత్రులకు, రెవిన్యూ శాఖ కార్యదర్శి,ప్రకాశం జిల్లా కలెక్టర్, చీరాలశాసనసభ్యులు కరణం బలరాంకృష?మూర్తి, డాక్టర్ అమృతపాణి,లకు, చీరాల జిల్లా కేంద్రసాధన సమితి జెఎసి తరఫున, చీరాలను జిల్లా కేంద్రంగా చేయాలని, వినతిపత్రాన్ని ఇచ్చామని తెలిపారు.చీరాల జిల్లా కేంద్రాన్ని సాధించడానికి, అవసరమైన కార్యాచరణలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పల్నాడు అభివృద్ధికి కీలక ముందడుగు పడింది: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట. ప్రజా పాలన :పల్నాడు అభివృద్ధికి కీలక ముందడుగు పడింది.. నరసరావుపేటను మరింత అభివృద్ధి దిశగా నడిపేందుకు అందరం కలిసి పనిచేద్దాం మని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా ఏర్పాటు ప్రకటన ను పురస్కరించుకొని మంగళవారం నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్ నందు వివిధ రాజకీయ పార్టీ నాయకులు విద్యా సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి %చీజుజ% కాలేజ్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో లో జిల్లాలో మౌలిక వసతుల కల్పన అవసరమైన సౌకర్యాల ఏర్పాటు గురించి సమావేశానికి హాజరైన పెద్దలు చర్చించారు. ముఖ్యంగా నరసరావుపేట పట్టణమందు ట్రాఫిక్ సమస్య, రోడ్ల విస్తీర్ణ, మెడికల్ కాలేజీ ఏర్పాటు, నరసరావుపేట నుండి నకరికల్లు ట్రైన్ ట్రాక్ కనెక్టువిటీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు, నరసరావుపేట చిలకలూరిపేట రోడ్డు నాలుగు నెలలుగా విస్తరించుట, ప్రైవేట్ వెటర్నరీ కాలేజీ ఏర్పాటు, కోటప్పకొండ గిరి ప్రదక్షిణ రోడ్డు అభివృద్ధి, పట్టణ సుందరీకరణ, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, ఆటోనగర్ ఏర్పాటు, టెంపుల్ సిటీ గా అభివృద్ధి చెయ్యటం, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ కాలేజీ ఏర్పాటు, తదితర అంశాల గురించి హాజరైన పెద్దలు చర్చించారు ఇవన్నీ సాధించదానికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ నరసరావుపేట జిల్లా ఏర్పాటు కోసం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి చేసిన కృషిని సభకు వివరించి శాసనసభ్యులు వారిని కొనియాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గం ఇన్ ఛార్జి అలెగ్జాండర్ సుధాకర్ , బిజెపి నాయకులు బాబావలి , ఎం ఐ ఎం నాయకులు షేక్ కరిముల్లా , గోదా రమేష్ , రాజశేఖర్ రెడ్డి , కేపీ రంగారావు , భాస్కర్ రావు ,



మాజేటి సాంబశివరావు , ఆది రెడ్డి , రోటరీ క్లబ్ అధ్యక్షులు సుమిత్ర , లైన్స్ క్లబ్ అధ్యక్షులు వర ప్రసాద్ , రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట జిల్లా సాధన సమితి సభ్యులైన అలెగ్జాండర్ సుధాకర్ గోదా రమేష్ బాబు, కరిముల్లా, బాబావలి తదితరులు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈ సభకు విచ్చేసిన పెద్దలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా సాధనకు లో విశేష కృషి చేసినందుకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. సభకు హాజరైన పెద్దలు సభికులు అందరూ జిల్లా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లాకేంద్రం కోరుతూ నిరసనల హెూరు

నరసాపురం, ఫిబ్రవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వెల్లువెత్తిన నిరసన కార్యక్రమాలు నియోజకవర్గం అంతటా కొనసాగుతున్నాయి. మంగళవారం పట్టణంలో అఖిలపక్ష జేఏసీ నేతలు పొత్తూరి రామరాజు(తెదేపా), బొమ్మిడి నాయకర్ (జనసేన), నెక్కంటి సుబ్బారావు (సిపిఎం), ఇలపకుర్తి ప్రకాష్ (బిజెపి) ల ఆధ్వర్యంలో నర్సాపురం, మొగల్తూరు మండలాల భవన నిర్మాణ కార్మికులు నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ పట్టణ వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. తీర ప్రాంతాలు అన్ని విధాలుగా



అభివృద్ధి చెందాలంటే తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో దీక్షా శిబిరాన్ని ప్రారంభించి జేఏసీ నేతలు పొత్తూరి రామరాజు, నెక్కంటి సుబ్బారావు, నెక్కంటి క్రాంతి కుమార్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఇలపకుర్తి ప్రకాష్, మూస్కుడి రవి, జక్కం శ్రీమన్నారాయణ, ఆరేటి మృత్యుంజయరావు, ఘంటా వెంకట కృష్ణారావు, కొలచన పద్మ, పెంద్ర శ్రీను తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ అన్ని విధాలుగా ఎంతో వెనుకబడిన తమ తీర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని దీనివలన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని పరిశ్రమలు, వర్తక, వాణిజ్యాలతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని భూముల విలువ పెరుగుతుందని తీరప్రాంత కార్మికులలో 50 శాతం మంది భవన నిర్మాణ రంగంలోనే పని చేస్తున్నారని జిల్లా కేంద్రం వస్తే వారి జీవితాలు మెరుగవుతాయని అన్నారు. జిల్లా కేంద్రం కోరుతూ భవన నిర్మాణ కార్మికులు ఉద్యమానికి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించడం ఇక్కడి ప్రజల మనోభావాలకు అద్దం పడుతుందని అన్ని వర్గాల వారు అఖిలపక్ష జేఏసీ ఉద్యమానికి మద్దతు ప్రకటించాలని వారు పిలుపునిచ్చారు. పొత్తూరి రామరాజు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు ముదునూరి ప్రసాదరాజు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించి చేతులు దులుపుకున్నారని ఆయనకు చిత్తశుద్ధి ఉంటే తమ పార్టీ నేతలను కూడగట్టుకుని ముఖ్యమంత్రికి ఇక్కడి ప్రజల మనోభావాలను వివరించి నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించేలా చేయాలని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి జిల్లా కేంద్రం పై పునరాలోచన చేయాలని లేనిపక్షంలో జిల్లా కేంద్రం సాధించేవరకు తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సూరిబాబు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, దివి సత్యన్, మౌలాలి ఖాన్, హుస్సేన్, తాడివాడ రమేష్ సంకు భాస్కర్ నాయుడు, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్, నక్కా ఆనంద్, బోరా చిన్నాయమ్మ, పెమ్మాడి శ్రీదేవి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిండి ఆదినారాయణ, కార్యదర్శి మల్లాడి బుజ్జి, కోశాధికారి బీమాల శ్రీనివాస్, గాది ఆదిబాబు, కడలి దొరబాబు, అల్లం శ్రీనివాస్, మిద్దె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న వైసీపీ ప్రభుత్వం




భీమవరం, ఫిబ్రవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం పార్లమెంట్ రైతు విభాగ అధ్యక్ష, కార్యదర్శులతో తెదేపా పార్లమెంట్ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తన కార్యాలయంలో మంగళవారం రైతాంగ సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు సబ్సిడీ రుణాలు, సబ్సిడీపై ఎరువులు, ఇతర వ్యవసాయ పరికరాలను ట్రాక్టర్లను, పనిముట్లను అందించి రైతుల వ్యవసాయాన్ని ప్రోత్సహించేవారని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా రైతులకు ఎరువులను సకాలంలో అందించకపోవడంతో రైతులు బ్లాక్ మార్కెట్ పై ఆధారపడవలసి వస్తుందని విమర్శించారు. పార్లమెంటు రైతు విభాగ అధ్యక్షుడు పాతూరి రామప్రసాద్ చౌదరి మాట్లాడుతూ వ్యవసాయానికి కావలసిన ఎరువులు బస్తా ధర ప్రభుత్వం 260 రూపాయలు నిర్ణయిస్తే 350 రూపాయలకు బ్లాక్ మార్కెట్ జరుగుతున్నా రైతు భరోసా కేంద్రాలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శి తమ్మినిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్న వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో భీమవరం నియోజకవర్గ రైతు అధ్యక్షుడు పాలా శ్రీరామదాస్ మరియు రైతు నాయకులు పాల్గొన్నారు.

# కోనసీమను అంబేద్కర్ జిల్లా గా ప్రకటించాలని సాధన దీక్ష చేసిన మాజీమంత్రి గొల్లపల్లి

ఫిబ్రవరి 1, మల్కిపురం. కొనసీమను అంబేద్కర్ జిల్లా గా ప్రకటించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు అన్నారు. మల్కిపురం మండలం, విశ్వేశ్వరాయపురం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి సర్కిల్ నందు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా సాధన దీక్ష ను చేశారు. మల్కిపురం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మంగెన భూదేవి గారు మరియు మహిళా నాయకురాళ్ళు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసినారు. ఈ సందర్భంగా ముగింపు ఉపన్యాసంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు ఒక అస్పృశ్యుడిగా జన్మించి దేశంలో సమానత్వాన్ని తీసుకొచ్చిన మహానుభావుడని, భారత దేశంలో అన్ని మతాల వారు అన్ని కులాల వారు అన్ని వర్గాల వారు అభిమానించే నాయకుడు అంబేద్కర్ గారని, దేశంలో అన్ని మతాల వారు గౌరవించేది అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగాన్ని మాత్రమే అన్నారు. మిమ్మల్ని ముఖ్యమంత్రి చేసింది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి వారసులే అన్నారు. మీ ప్రభుత్వం లో ఎందరో దళిత బిడ్డలకు అన్యాయం జరిగింది అయినా మిమ్మల్ని ఏమి అడగలేకపోయాం కానీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా అనేది కోనసీమ ప్రాంత ప్రజల మనోభీష్టం గా ఉందని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి పేరు పెట్టటానికి అన్ని వర్గాల మద్దత్తు ఉందని ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని కోనసీమ కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా గా నామకరణం చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రేపు రాబోయే రోజుల్లో ఎంతటి పోరటమైన చేస్తామని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, గెడ్డం సింహ, రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా హరిక్రిష్ణ, అడబాల సాయిబాబు, రుద్రరాజు శ్రీనివాసరాజు, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, యెనుముల నాగు, పిండి సత్యనారాయణ, అడబాల చంటి, పొలమూరి శ్యాంబాబు, బోళ్ల వెంకటరమణ, కాండ్రేగుల భవాని లావణ్య, ముప్పర్తి అలివేలు గంగా త్రివేణి, మోక పార్వతి, కందికట్ల నిర్మల, గెడ్డం పద్మకుమారి, జిల్లెళ్ల నిర్మల, గొల్ల దేవిప్రియ, గొణిపాటి రాజు, జిల్లెళ్ళ బాబుప్రసాద్, అనిశెట్టి సత్యనారాయణ, పిల్లి ప్రకాష్, జంపన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ వృద్దుల ఆశ్రమంలో అన్నదానం



సత్తెనపల్లి , ప్రజా పాలన: ప్రముఖ సినీ హాస్యనటులు కన్నెగంటి బ్రహ్మానందం గారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక మొల్లమాంబ వృద్ధాశ్రమం లో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మానందం గారి మనుమడు కన్నెగంటి నూతన్ బ్రహ్మాచారి ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా బ్రహ్మానందం గారి మిత్రుడు, స్థానిక సీనియర్ జర్నలిస్ట్ మారూరి పుల్లారెడ్డి బ్రహ్మానందం బర్త్ డే కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వృద్దులకు, కార్యక్రమానికి హాజరైనవారికి పంపిణి చేశారు. కార్యక్రమంలో కన్నెగంటి తారాకుమార్, గుండవరపు అమర్నాథ్, గుర్రం వెంకటేశ్వర్లు. గంతా శ్రీనివాసరావు, బెజగం రవికుమార్ ఆశ్రమంలోని వృద్దులు పాల్గొన్నారు.

# యుగంధర్ మెమోరియల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ని ఆవిష్కరణ



సతైనపల్లి పజాపా లన : స్థానిక శరభయ్య గుప్త హిందూ ఉన్నత పాఠశాలలో ఈనెల నాలుగో తారీఖు నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని ఆసక్తి గల క్రీడాకారులు రెండో తారీకు సాయంత్రం లోపల నమోదు చేసుకోవాలని నిర్వాహకుల్లో ఒకరైన అంజి తెలియజేశారు అదేవిధంగా నాలుగో తారీఖు ఈ కార్యక్రమానికి అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అంబటి రాంబాబు గారి చేతుల మీదుగా ఈ టోర్నమెంట్ మొదలవుతుందని తెలియజేశారు అదేవిధంగా యుగంధర్ అనే వ్యక్తి అకాల మరణం చెందారు వారి గుర్తుగా ఫ్రెండ్స్ అందరు కలిసి యుగంధర్ మెమోరియల్ టోర్నమెంట్ గా పేరు పెట్టి నిర్వహిస్తున్నందుకు నిర్వాహకుల ను అంబటి రాంబాబు అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, గంటా ఏసుబాబు, కోడి రెక్క దేవదాసు, అంజి, వినోదు, శాంతి కుమార్, మొదలగు క్రీడాకారులు పాల్గొన్నారు

# న్యాయశాఖ ఉద్యోగుల నిరసన



నరసరావుపేట. ప్రజాపాలన :న్యాయ శాఖ ఉద్యోగులు పీఆర్సీని వెంటనే రద్దు చేయాలని ఆయన కార్యక్రమం చేపట్టారు మంగళవారం నరసరావుపేట కోర్టు ఎదురు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పి. ఆర్. సి లను వెంటనే రద్దు చేయాలని, పాత హెచ్. ఆర్. ఏ స్లాబ్ లను కొనసాగించాలని,సి. పి .యస్ వెంటనే రద్దు చేయాలని, అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పాత పద్ధతి లోనే కొనసాగించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ ఉద్యోగులు.తూబాటి శ్రీనివాసరావు, షేక్ కరీం బాబా,పి.రామ్ గోపాల్, లక్ష్మ నాయక్, పి.హనుమంతరావు,ద్వేజేంద్రనాద్,జి.సాయి మహేష్, కె. కిషోర్, ఏ .ఓ .పద్మశ్రీ గారు పాల్గొన్నారు.

# దత్తసాయి సన్నిధి లో అమావాస్య కాల చక్ర పూజ,పేదలకు అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణములోని సుబ్బయ్యతోట లో శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి సన్నిధి లో అమావాస్య సందర్భముగా కాల చక్ర పూజ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిరవహించారు, ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ ఈ అమావాస్య నుంచి ప్రతి అమావాస్య రోజున కాల చక్ర పూజ చేసి, దాతల సహకారంతో అన్నదానము చేస్తామని తెలిపారు,కాలం కలిసి రాకుండా ఆర్థిక ,శత్రు,రుణ,బాధలతో ఉన్నవారు,పిత్రుదేవత దోషాలతో ఇబ్బంది పడుతున్నవారు కాలచక్ర దీప పూజ చేసి అన్నదానం నిరవహస్తే సద్గురు అనుగ్రహం తో మంచి జరుగుతుందని తెలిపారు.ముఖ్యముగా కాలం చేసిన వారి పేరు మీద అన్నదానం అమావాస్య రోజున చేస్తే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని,ప్రతి ఒక్కరు సనాతన ధర్మం ఏర్పాటు చేసిన సాంప్రదాయాలను గౌరవించాలని కోరారు.ప్రతి గురువారంతో పాటు అమావాస్య రోజున పేదలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని,దాతలు సహకరించి భగవంతుని అనుగ్రహం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మానేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసులను త్వరితగతిన ఎఫ్ఐఆర్ చేయండి: గోగులమూడి



ఉంగుటూరు, ప్రజాపాలన ప్రతినిధి :కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ జి.రాజు ను పివి రావు మాల మహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు. వారి బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .అందులో భాగంగా మండలంలో ఎస్సీ ఎస్టీ కేసులు విషయంలో వెంటనే ఎఫ్ఐఆర్ చేసి నిందితులను అరెస్టు చూపాలని బాధితులకు పోలీసు శాఖ పై నమ్మకం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వర్రే చిట్టిబాబు. గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు సరిహద్దు ఆంతోని. నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పునుగు మాటి ఉదయభాస్కర్. ఉంగుటూరు మండల అధ్యక్షుడు రాపల్లి విల్సన్. గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి మారుమూడి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య చిన్న కుమార్తెలో కొత్త టాలెంట్ బయటకు వచ్చింది





గతానికి భిన్నంగా బాలయ్య ఇప్పుడు మాంచి రైజ్ లో ఉన్నారు. ఆయనేం చేసినా ఆయన్ను సక్సెస్ అక్కున చేర్చుకుంటోంది. విడుదలకు సిద్ధంగా ఉన్న సినిమాను రిలీజ్ చేసే సాహసం చేయలేక కిందా మీదా పడుతున్న వేళ.. మిగిలిన వారికి భిన్నంగా బాలయ్య తన అఖండ మూవీని విడుదల చేయటం.. అది కాస్తా అఖండ విజయాన్ని సొంతం చేసుకోవటం తెలిసిందే. బాలయ్య కెరీర్ ను మరో లెవల్ కు తీసుకెళ్లిన ఈ మూవీ హాట్ టాపిక్ గా మారింది.అప్పుడెప్పుడో ఇరవై ఏళ్ల క్రితం గ్రామాల్లో అగ్రనటుల సినిమాల్ని చూసేందుకు మహిళలు ట్రాక్టర్ లో వెళ్లి వచ్చే సీన్ ను గుర్తుకు చేసే సీన్లు అఖండ సినిమా పుణ్యమా అని తెలుగు రాష్ట్రాల్లో కనిపించిన పరిస్థితి. ఇదిలా ఉంటే.. ఆహా ఓటీటీ ఫ్లాట్ ఫాం మీద ఆయన చేసిన అన్స్టాపబుల్ బాలయ్య ప్రోగ్రాంకు అనూహ్యం ఆదరణ రావటం.. ఓటీటీ చరిత్రలోనే అత్యధిక వ్యూస్ తో నడుస్తున్న ఈ షో ఇప్పుడు సంచలనంగా మారింది.తొలుత ఈ షో కోసం బాలయ్యను అనుకోకున్నా.. అనుకోని రీతిలో ఆయనకు అప్పగించటం.. అంచనాలకు మించిన విజయాన్ని సొంతం చేసుకోవటం తెలిసిందే. ఇప్పటికి 9 ఎపిసోడ్ లను పూర్తి చేసుకున్న ఈ షో.. గ్రాండ్ ఫినాలేలోకి అడుగుపెట్టింది. ఈ షో ఇంత సక్సెస్ కావటానికి వెనుక ఎవరున్నారన్న ఆసక్తి అందరిలో వ్యక్తమవుతున్న వేళ.. ఈ షో సీజన్ 2ను షురూ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు నిర్వాహకులు. అయితే.. ఈ షో విజయవంతం కావటానికి ఎంతో మంది పని చేసినా.. ఎక్కువ పేరు తెచ్చింది మాత్రం.. రైటర్ గా పని చేసి బీవీఎస్ రవి.ఆయన్ను పలువురు ఇంటర్వ్యూ చేయటం తెలిసిందే. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో ఇప్పటివరకు ఎప్పుడూ చెప్పని కొత్త విషయాన్ని వెల్లడించారు. అన్స్టాపబుల్ బాలయ్య షో కోసం.. ఆయన చిన్న కుమార్తె తేజస్విని పని చేసినట్లుగా రివీల్ చేశారు. బాలయ్యను సరికొత్తగా చూపేందుకు ఆమె చాలానే పరిశోధన చేశారని.. ఈ సందర్భంగా ఆయన లుక్ ను.. కాస్ట్యూమ్ విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. బాలయ్య చిన్న కుమార్తెలోని ఈ టాలెంట్ గురించి తెలిసిన వారంతా ఆశ్చర్యపోతున్నారు. చూస్తుంటే.. తర్వాతి సినిమాలో బాలయ్య కాస్ట్యూమ్స్ కోసం తేజస్విని ఎంపిక చేస్తే ఎంచక్కా సరిపోతుంది.

## సర్కారు వారి పాట" పై పెరుగుతున్న భారీ అంచనాలు



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సర్కారు వారి పాట. కీర్తి సురేష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి పరశురామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియోలు ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం కి సంబంధించిన పలు అప్డేట్స్ ను చిత్ర యూనిట్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ చిత్రం నుండి తొలి పాటను ఫిబ్రవరి 14 వ తేదీన విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. తొలి పాట 14 వ తేదీన విడుదల కానుంది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతాన్ని ఈ చిత్రానికి అందిస్తున్నారు.

# ఉప్పెన హీరో మరో రొమాంటిక్ పోజ్



ఉప్పెన సినిమాతో హీరోగా పరిచయం అయిన మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ తన మూడవ సినిమా 'రంగ రంగ వైభవంగా' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతున్నాడు. మొదటి సినిమా ఉప్పెనతో కమర్షియల్ గా బిగ్గెస్ట్ సక్సెస్ దక్కించుకున్నాడు. ఏ తెలుగు హీరోకు మొదటి సినిమాతో దక్కని కమర్షియల్ హిట్ ను వైష్ణవ్ తేజ్ దక్కించుకున్నాడు. దాదాపుగా వంద కోట్ల రూపాయల వసూళ్లను ఉప్పెన సినిమా దక్కించుకున్నాడు. రెండవ సినిమా కొండ పొలంతో కమర్షియల్ గా సక్సెస్ అవ్వలేదు. కాని నటుడిగా ఒక మంచి సినిమాను చేశాడంటూ పేరు దక్కించుకున్నాడు. ఇక మూడవ సినిమా రంగరంగ వైభవంగా సినిమా ప్రేక్షకుల అంచనాలను పెంచే విధంగా పోస్టర్ లు ఉన్నాయి.సినిమా టైటిల్ మరియు ఫస్ట్ లుక్ తో అంచనాలు పెంచేసిన మేకర్స్ ఇప్పుడు సినిమా మొదటి పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతున్నారు. తెలుసా... తెలుసా... అనే లిరికల్ సాంగ్ ను ఫిబ్రవరి 3వ తారీకున విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. సాంగ్ రిలీజ్ ను అనౌన్స్ చేస్తూ విడుదల చేసిన ఈ స్టిల్ లో హీరో రొమాంటిక్ లుక్ యూత్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా అమ్మాయిలు వైష్ణవ్ తేజ్ లుక్ కు ఫిదా అవుతున్నారు.కేతిక శర్మ తో వైష్ణవ్ తేజ్ రొమాన్స్ చాలా క్యూట్ గా ఉంటుందని ఈ స్టిల్ ను చూస్తుంటే అనిపిస్తుంది. చాలా నాచురల్ గా వైష్ణవ్ తేజ్ మరియు కేతిక శర్మ ల రొమాన్స్ ఉండబోతుంది. వీరిద్దరి మధ్య లవ్ సన్నివేశాలు మరియు రొమాంటిక్ సన్నివేశాలు తప్పకుండా సినిమా కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అంటున్నారు. అర్జున్ రెడ్డి సినిమా ను తమిళంలో రీమేక్ చేసిన గిరీశయ్య ఈ సినిమా తో దర్శకుడిగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవ్వబోతున్నాడు. తమిళంలో అర్జున్ రెడ్డిని సూపర్ హిట్ చేసిన ఈ దర్శకుడు తెలుగు లో వైష్ణవ్ తేజ్ తో ఒక మంచి కమర్షియల్ హిట్ కొట్టబోతున్నాడు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రంగ రంగ వైభవంగా సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నాడు.ఆయన తాజాగా పుష్ప సినిమా పాటలతో సోషల్ మీడియాలో ఏ స్థాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడో మనం చూసస్తానే ఉన్నాం. ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా రంగరంగ వైభవంగా సినిమాలోని పాటలు ఉంటాయనే నమ్మకంతో ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఉప్పెన సినిమాకు కూడా దేవి శ్రీ ప్రసాద్ పాటలు అందించాడు. ఆ సినిమా మ్యూజికల్ గా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే ఈ సినిమా కూడా మ్యూజికల్ గా సక్సెస్ ను దక్కించుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# కొత్త సినిమా మొదలెట్టిన అల్లరోడు..!



అల్లరి నరేష్ కొన్నేళ్లపాటు వెండితెరపై తనదైన హాస్యంతో తెలుగు ప్రేక్షకులను అలరించారు. కేవలం కామెడీ చిత్రాలకే పరిమితం కాకుండా.. పంథా మార్చుకొని ప్రయోగాత్మక సినిమాలతోనూ ఆకట్టుకున్నారు. చాలా కాలం తర్వాత ఇటీవల 'నాంది' సినిమాతో సూపర్ హిట్ అందుకున్నారు నరేష్. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రం విమర్శకులను సైతం మెప్పించింది.దీంతో కథల ఎంపికలో అచితూచి అడుగులు వేస్తున్న అల్లరోడు.. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం 'సభకు నమస్కారం' అనే సైటిరికల్ పొలిటికల్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. మల్లంపాటి సతీష్ ఈ సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఈ క్రమంలో తాజాగా అల్లరి నరేష్ తన 59వ చిత్రాన్ని ప్రకటించారు. 59 చిత్రాన్ని మంగళవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో హీరోహీరోయిన్లతో పాటుగా మిగతా చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెళ్ళడించిన అల్లరి నరేష్.. అందరూ ఆదరించే ఒక కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కుతుందని పేర్కొన్నారు. అలానే ముహూర్తపు సన్నివేశానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేశారు. ఈ చిత్రంలో 'అల్లరి' నరేష్ సరసన తెలుగమ్మాయి ఆనంది హీరోయిన్ గా నటించనుంది. ఎ.రాజ మోహన్ ఈ సినిమాకి దర్శకత్వం వహించనున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చనున్నారు. 59 చిత్రానికి అబ్బూరి రవి మాటలు రాస్తున్నారు. రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్ గా.. చోటా కె ప్రసాద్ ఎడిటర్ గా వర్క్ చేయనున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరించనున్నారు. సినిమాకు సంబంధించిన ఇతర నటీనటుల వివరాలు తర్వాత వెల్లడిస్తారు. వీలైనంత త్వరలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

# రవితేజ సినిమాలో స్వయంవరం స్టార్?




రవితేజ హీరోగా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఖిలాడి సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్దం అవుతుంది. మరో వైపు రామారావు ఆన్ డ్యూటీ సినిమా ను కూడా విడుదలకు ముస్తాబు చేస్తున్నారు. అవి మాత్రమే కాకుండా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ధమాకా.. వంశీ దర్శకత్వంలో టైగర్ నాగేశ్వరరావు మరియు రావణసుర అనే మరో సినిమాను కూడా రవితేజ చేస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రవితేజ ఏమాత్రం గ్యాప్ లేకుండా సినిమాలను చేస్తున్నాడు. ఇన్ని సినిమాల్లో రవితేజ ఈ ఏడాది కనీసం మూడు సినిమాలను అయినా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక ఈయన సినిమాల్లో ప్రముఖ నటీ నటులు నటిస్తున్నారు.ఖిలాడి సినిమాలో అనసూయ కీలక పాత్రలో కనిపించబోతున్న విషయం తెల్సిందే. ఒక సినిమాలో విష్ణు విశాల్ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో ధమాకా సినిమాలో కీలక పాత్రను సీనియర్ నటుడు.. స్వయంవరం హీరో వేణు తొట్టెంపూడి నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. హీరోగా పలు సినిమాల్లో నటించిన వేణు రీ ఎంట్రీ కోసం ఆసక్తిగా ఎదురు చూసస్తున్నాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టబోతున్నట్లుగా ప్రకటించాడు.ఇప్పటికే కొన్ని ఆఫర్లు ఆయన తలుపు తట్టినా స్టార్ హీరో సినిమాలో అయితే చేసేందుకు సిద్దంగా ఉన్నట్లుగా చెప్పాడట. ఎట్టకేలకు రవితేజ సినిమా లో ఛాన్స్ రావడంతో వేణు ఓకే చెప్పాడని వార్తలు వస్తున్నాయి.వేణు చివరగా రామాచారి సినిమాలో కనిపించాడు. ఆ తర్వాత రవితేజ నటిస్తున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమాలో కూడా ఈయన కనిపించబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ విషయమై క్లారిటీ రాకుండానే ఇప్పుడు త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపొందుతున్న ధమాకా సినిమాలో రవితేజ తో కలిసి వేణు నటించబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఏ సినిమాలో క్లారిటీ లేకున్నా రవితేజ సినిమాలో వేణు నటించబోతున్నాడు అనే విషయంలో మాత్రం ఒక స్పష్టత ఉంది. మీడియా లో ఈ విషయమై తెగ చర్చ జరుగుతోంది. వేణు కాని రవితేజ చిత్ర యూనిట్ సభ్యులు కాని ఈ విషయమై క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. వేణు నటుడిగా ఎన్నో మంచి సినిమాలు చేశాడు. మంచి టైమింగ్ ఉన్న నటుడిగా వేణు పేరు దక్కించుకున్నాడు. అయితే లక్ కలిసి రాక సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో దాదాపు పదేళ్ల ఇండస్ట్రీకి దూరం గా ఉన్నాడు. ఈ రీ ఎంట్రీతో వేణు కు సక్సెస్ లు దక్కుతాయా అనేది చూడాలి.

# కేజీఎఫ్ ఛాప్టర్2 రిలీజ్ ను కన్ఫర్మ్ చేసిన టీమ్!




ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం కేజీఎఫ్ చాప్టర్2. కేజీఎఫ్ మొదటి భాగం తో ఈ చిత్రం సౌత్ లో మాత్రమే కాకుండా, నార్త్ లో కూడా సెన్సేషన్ సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. కేజీఎఫ్ చాప్టర్2 నుండి రిలీజ్ అయిన టీజర్ ఇండియా లోనే రికార్డ్ ను క్రియేట్ చేయడం విశేషం. ఈ చిత్రం కోసం ఏ రేంజ్ లో ఎదురు చూస్తున్నారు అనేది చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పవచ్చు.ఈ చిత్రం ను ఏప్రిల్ 14 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. అదే డేట్ ను ఫిక్స్ చేసుకుంది చిత్ర యూనిట్. తాజాగా కేజీఎఫ్ చిత్ర యూనిట్ కొల్లూరు శ్రీ మూకాంబికా మరియు అనేగుడ్డె శ్రీ వినాయక దేవాలయాలను సందర్శించుకున్నారు. చిత్రం కి తమ బ్లెస్సింగ్స్ కోసం వెళ్లినట్లు తెలుస్తోంది. అంతేకాక ఏప్రిల్ 14 వ తేదీ తో ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు చిత్రం థియేటర్ల లో అందుబాటులో కి రానుంది అంటూ చెప్పుకొచ్చారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com